

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శనివారం | 25 | అక్టోబర్ | 2025 | పేజీలు : 19


## అకాల వర్షాలతో రైతాంగానికి
# అపార నష్టాలు



తడిసి ముద్దవుతున్న పత్తి పంటలు

పత్తి తీసే సమయంలో వర్షాల మూలంగా

దిగులు చెందుతున్న రైతాంగం

వర్షాలను ఆసరాగా చేసుకుని తక్కువ ధరకు

పత్తి కొనుగోలు చేస్తున్న వ్యాపారస్తులు

నడికూడ అక్టోబర్ 24 మేజర్ న్యూస్ సూర్య:

నడికూడ మండలం తో పాటు పరకాల ప్రాంతంలో గత రెండు రోజులుగా కురుస్తున్నఅకాల వర్షాల మూలంగా రైతాంగం తీవ్రంగా నష్టాలను చవి చూస్తుంది. ఈ ఖరీఫ్ సీజన్ ప్రారంభం నుండి రైతులకు కష్టాలు వదలడం లేదు. పెట్టుబడులు పెట్టి పత్తి సాగు చేస్తే రైతులకు కష్టాలు తప్పడం లేదు. వ్యాపారస్తులు చెప్పిన ధరకు మిగతా 2లో..

## గర్భిణీ స్త్రీకి వైద్యం చేసిన
# 108సిబ్బంది

108 సిబ్బంది సాహసం

మైలు దూరం కాలినడక ప్రయాణం

ప్రథమ చికిత్స అందించిన ఆపద్బాంధవులు



2 లో


## సంత.. చింత...
# ఎవరికి పట్టదా...!

ప్రమాదం జరిగితే ఎవరిది బాధ్యత ?



2 లో

## జాతీయ సాంకేతిక సంస్థ వరంగల్ లో
# మొదలైన టెక్నొజిన్ 2025



4 లో

## గురుకులంలో పదో తరగతి విద్యార్థిని బలవన్మరణం

పాఠశాల సిబ్బంది వేధింపులతోనే ఆత్మహత్య..?

విచారణకు ఆదేశించిన మంత్రి పొన్నం ప్రభాకర్



2 లో


ST.PETER'S INSTITUTE OF PHARMACEUTICAL SCIENCES
(Autonomous)
VIDYANAGAR, HANUMAKONDA, HANUMAKONDA DIST, TS - 506001
Approved by PCI, New Delhi and Govt. of Telangana
Affiliated to Kakatiya University
Email:spipswgl@gmail.com,Website:www.stpeters.co.in, Mobile: 9000001196

SPOT ADMISSIONS FOR PHARM.D AND B.PHARMACY - 2025-26

nterested candidates may attend with all original certificates and necessary fee for Spot dmissions on 27th October, 2025 during office hours in our Institution against the ancellations and left over vacancies in PharmD and B.Pharmacy for the year 2025-26.

pot admissions will be conducted as per the guidelines prescribed by the Convenor, GEAPCET (B) -2025 (Admissions) and are subject to the ratification by the competent uthority.

Correspondent



Balaji Institute of Technology & Science
(AUTONOMOUS)
ISO 9001:2015 Certd. Inst. Estd.: 2001
Accredited by NBA (UG: CE,EEE,ME,ECE&CSE) & NAAC A+ grade
Laknepally, NARSAMPET, Warangal : 9866078590, 9866050044

SPOT ADMISSIONS - M.Tech - I Year

A few seats are available in M.Tech (CSE) Course. Interested eligible candidates may attend for Spot admissions on 01.11.2025 at 11.00am along with all original certificates,2 sets of xerox copies, Tuition fee Rs.60,000/- and necessary fees.

Admissions will be made as per guidelines issued by Convenor TGPGCET-2025.

Sd/- Chairman

# గర్భిణీ స్త్రీకి వైద్యం చేసిన 108 సిబ్బంది

కన్నాయిగూడెం, అక్టోబర్ 24(మేజర్ న్యూస్ సూర్య): కన్నాయిగూడెం మండలం ఏజెన్సీ మారుమూల ప్రాంతం కనీసం రోడ్డు మార్గం, సిగ్నల్ లేని ప్రాంతమైన చిట్యాల గ్రామ పంచాయతీ పరిధి గొత్తికోయ గూడెం గ్రామానికి చెందిన సాయం జ్యోతి 23 సంవత్సరాల గర్భిణి కి నాల్గవ కానుపు పురిటి నొప్పులు రావడంతో దగ్గరలోని 108 కి స్థానిక ఆశా వర్కర్ సహాయంతో సమాచారం అందించారు.విషయం తెలుసుకున్న సిబ్బంది హుటాహుటిన ఘటన స్థలానికి వెళ్తున్న క్రమంలో చిట్యాల గ్రామ శివారు వరకు వెళ్లిన అంబులెన్స్ అడవిలో ఉన్న గొత్తి కోయగూడెం వెళ్ళడానికి సరైన రోడ్డు మార్గం లేకపోవడం 108 సిబ్బంది పైలట్ రవీందర్, ఈఎంటి మాహేశ్వరి సహనంతో ఎలాగైనా గర్భిణీ స్త్రీ కి చికిత్స అందించాలని అందుకు కావాల్సిన మందులు,గ్లూకోసులు, డెలివరి కిట్లు తీసుకొని కాలినడకన మైలు దూరం నడిచి స్థానికుల సహాయంతో మంచం లో పడుకో బెట్టి కిలోమీటర్ దూరం అంబులెన్స్ వరకు ఎత్తుకొచ్చి చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం కన్నాయిగూడెం ప్రాథమిక వైద్యశాలలో చేర్పించారు. పేద ప్రజలకు వైద్యసేవలు అందించడంలో ఎంతో చాక చక్యంగా వ్యవహరించి మైలు దూరం మోసుకొని వచ్చి చికిత్స అందించి తక్షణమే స్పందించిన అంబులెన్స్ సిబ్బందికి గర్భిణి కుటుంబ సభ్యులతో పాటు స్థానిక ప్రజలు,అధికారులు. అభినందించారు.

# అకాల వర్షాలతో రైతాంగానికి అపార నష్టాలు



మొదటి పేజీ తరువాయి..

పత్తిని అమ్ముకునే పరిస్థితి కనిపిస్తుంది. వేల సంఖ్యలో ఖర్చు చేసి ఎరువులు పురుగు మందులు పిచికారి చేసి పంటలను కాపాడుకునేందుకు రైతులు నాన అగచాట్లకు గురయ్యారు. గత మూడు రోజులుగా పరకాల ప్రాంతం లో కురుస్తున్న వర్షాలు చీడపీడలను తట్టుకొని పండిన కొద్దిపాటి పత్తి పంట కూడా వ్యవసాయ మార్కెట్లో అమ్ముకునేందుకు వెళ్లగా వ్యాపారస్తులు పత్తిలో తీమశాతం అధికంగా ఉందని క్వింటాల్ పత్తికి 5000 నుండి 6000కే కొనుగోలు చేస్తున్న రాణి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంటలకు ఇన్సూరెన్స్ సౌకర్యం లేకపోవడం రైతులకు కేంద్ర ప్రభుత్వ ఫసల్ బీమా యోజన పథకం గురించి అవగాహన లేకపోవడం మూలంగా రైతులు ఎవరు ఆ పథకంలో నమోదు చేసుకో కపోవడంతో రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నారని సమాచారం. రైతులు ఎకరా పత్తి పంట సాగు చేసేందుకు 30 నుండి 40 వేల రూపాయల వరకు ఖర్చు చేయడం ఎకరాకు మూడు నుండి ఐదు క్వింటాళ్ల లోపు పత్తి దిగుబడి వస్తుందని వచ్చిన కొద్దిపాటి కూడా రైతుకు సంతోషం కలిగించడం లేదు. వ్యవసాయ మార్కెట్ కు పత్తి తీసుకొని వెళ్తే కూలి డబ్బులు కూడా రావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా రైతులు రైతు సంఘాల నేతలు మాట్లాడుతూ రైతులు పండిస్తున్న వాణిజ్య పంటలైన పత్తి మిర్చి పంటలను ప్రకృతి వైపరీత్యాలంమూలంగా నష్టపోతే నష్టపరిహారం పొందేందుకు ఫసల్ బీమా యోజన పథకాన్ని ప్రతి ఒక రైతు ఇన్సూరెన్స్ చేసుకున్నట్లయితే నష్టపరిహారం లభిస్తుందని చాలామంది రైతులకు తెలవదాని అందుకు సంబంధించిన అవగాహన కూడా పూర్తిస్థాయిలో కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు పాలకుల నిర్లక్ష్యం మూలంగా ఇప్పటివరకు రైతులకు సంబంధించిన విత్తనాలు మొదలుకొని ఎరువులు అందుబాటు ఉండడం లేదని వ్యాపారస్తులు సిండికేట్ గా మారి అధిక ధరలకు అమ్మకాలు సాగిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఈ ఖరీఫ్ సీజన్ ప్రారంభం మొదటి రైతాంగానికి యూరియా కొరత తీవ్రంగా కనిపించింది. ఏది ఏమైనా ప్రకృతి సైతం రైతులను నష్టాలకు గురి చేయడంతో రైతాంగం ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు పాలకులు ప్రజా ప్రతినిధులు పంట నష్టపోయిన రైతులకు వర్షం మూలంగా తడిసిన పత్తిని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు కొనుగోలు చేయాలని రైతులు రైతు సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు.

# సంత చింత.. ఎవరికి పట్టదా...!

## ప్రమాదం జరిగితే ఎవరిది బాధ్యత ?

దంతాలపల్లి,అక్టోబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి మండల కేంద్రంలో ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్నటువంటి సంత... చింత... ఎవరికి పట్టదా ..! అని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదం జరిగితే ఎవరిది బాధ్యత ? అని ప్రశ్నిస్తున్నారు. దంతాలపల్లి మండల కేంద్రంలోని ఎస్టి బాలుర ఆశ్రమ పాఠశాలకు వెళ్ళే రోడ్డుకు వారాంతపు కూరగాయల సంతను ఏర్పాటు చేశారు. రోజు రోజుకు సంత అభివృద్ధి చెందుతుంది. గ్రామపంచాయతీకి ఆదాయం వస్తుంది. సంతలో చిరు వ్యాపారుల దగ్గర నుండి అతి చిరు వ్యాపారులు కూరగాయలు తక్కువ లాభాలతో కష్టపడుతున్నప్పటికీ వారి నుండి కూడా పన్ను వసూలు చేస్తున్నారని, గ్రామపంచాయతీకి ఆదాయం వస్తున్నప్పటికీ త్రాగునీటి,కనీస సౌకర్యాలు లేవని స్థానికులు,వ్యాపారుల నుండి విమర్శలు వస్తున్నాయి. దీనికి తోడు ఖమ్మం - వరంగల్ హైవే రోడ్డు పైకి సంత విస్తరిస్తు పోతుంది. హైవే రోడ్డుపై భారీ వాహనాలతో ప్రమాదం పొంచి ఉన్నదని,రద్దీగా ఉన్న సమయంలో ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరూ బాధ్యత వహిస్తారని, ప్రమాదం జరిగితేనే స్పందిస్తారా అని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు.గతంలో మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండు నుండి స్థానిక ఎంపీడీవో కార్యాలయం మధ్య అనేక ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఉన్నాయి. ఈ హైవే రోడ్డును త్వరలో 4వే రోడ్డుగా మార్చుటకు ప్రభుత్వం



ప్రతిపాదనలు సిద్ధం చేసింది. రాబోవు రోజుల్లో సంత నిర్వహణ ఎట్లా అని మండల ప్రజలు ఆందోళన చెందుతున్నప్పటికీ సంబంధిత అధికారులు సంతలో వసూళ్ల పై ఉన్న శ్రద్ధ, నిర్వహణపై,సౌకర్యాల ఏర్పాటులో లేదని, బాధ్యత రాహిత్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు మండి పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి దంతాలపల్లి కూరగాయల సంతలో త్రాగునీరు మొదలైన కనీస సౌకర్యాలను ఏర్పాటు చేసి హైవే రోడ్డు పైకి సంత విస్తరించకుండా చూసి, ప్రమాదాల నివారణకు పటిష్టమైనటు వంటి చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.





# గురుకులంలో పదో తరగతి విద్యార్థిని బలవన్మరణం



భీమదేవరపల్లి, అక్టోబర్ 24(మేజర్ న్యూస్ సూర్య): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర పీవీ రంగారావు బాలికల కళాశాలలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. పదవ తరగతి చదువుతున్న వనం శ్రీ వర్షిత (15) శుక్రవారం ఉదయం ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడి గురుకుల పాఠశాలను విషాదంలో ముంచింది. కరీంనగర్ జిల్లా హుజురా బాద్ మండలం రాంపూర్ గ్రామానికి చెందిన తిరుపతి-మమత దంపతుల కుమార్తె వర్షిత, 7వ తరగతి నుంచి గురుకుల పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తోంది. ఇటీవల సెలవుల అనంతరం గురువారం పాఠశాలకు తిరిగి వచ్చిందని, భయంగా ఉందని ఇంటికి ఫోన్ చేసి చెప్పినట్లు తల్లిదండ్రులు పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం ప్రార్థన అనంతరం డార్మెటరీకి వెళ్లిన వర్షిత, ఇనుప రాడ్కు చున్నీతో ఉరివేసుకున్నదని విద్యార్థినులు గుర్తించి ప్రిన్సిపాల్కు సమాచారం ఇచ్చారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు. వర్షిత తల్లిదండ్రుల రోదనలు పలువురిని కంటతడి పెట్టించాయి. ఆత్మహత్యకు గల కారణాలపై పోలీసులు దర్యాప్తు కొనసాగుతోంది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హుజురాబాద్






ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

**పాఠశాల సిబ్బంది వేధింపులతోనే ఆత్మహత్య..! అధికారుల దర్యాప్తు**

పీవీ రంగారావు గురుకుల విద్యాలయం ప్రిన్సిపల్, సిబ్బంది వేధింపులతోనే తన కూతురు ఆత్మహత్య చేసుకుందని విద్యార్థిని తండ్రి తిరుపతి ఆరోపించారు. గత సంవత్సరకాలం నుంచి ఇబ్బందులకు గురి చేస్తున్నారని తన కూతురు చెప్పినట్లు పేర్కొన్నాడు. తన కూతురు ఆత్మహత్యకు కారకులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు స్థానిక వంగర పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. దీనిపై స్పందించిన కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి, హనుమకొండ డీఈవో వాసంతి గురుకుల పాఠశాలకు చేరుకొని ప్రాథమిక స్థాయి విచారణ చేపట్టారు. విద్యార్థులు, సిబ్బంది, కుటుంబ సభ్యుల నుంచి వివరాలు సేకరించారు. ప్రస్తుతం సంబంధిత సిబ్బందిపై విచారణ కొనసాగుతుండగా, ఆత్మహత్యకు నిజమైన కారణాలను గుర్తించేందుకు పోలీసులు మరిన్ని ఆధారాలు సేకరిస్తున్నారు.విచారణకు ఆదేశించిన మంత్రి పొన్నం..3 రోజులు సెలవు ప్రకటించిన ప్రిన్సిపల్ సెక్రెటరీ విద్యార్థిని ఆత్మహత్య ఘటనపై రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆయన ఈ ఘటనపై పూర్తిస్థాయి విచారణ చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మంత్రివర్యులు జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ తో మాట్లాడి అన్ని వివరాలు తెలుసుకున్నారు. ఇదే సమయంలో గురుకులాల ప్రిన్సిపల్ సెక్రటరీ నికోలస్ మూడు రోజుల పాటు వంగర గురుకుల పాఠశాలకు సెలవులు ప్రకటించారు.ఈ నేపథ్యంలో తల్లిదండ్రులు తమ పిల్లలను తీసుకువెళ్లేందుకు పాఠశాలకు పెద్ద ఎత్తున చేరుకున్నారు.

# ముత్తారం గ్రామంలోని వరి పొలాలను పరిశీలించిన వ్యవసాయ అధికారి నవీన్

వెంకటాపురం నూగూరు అక్టోబర్ 24 సూర్య మేజర్ న్యూస్: ములుగు జిల్లావెంకటాపురం మండలం ముత్తారం గ్రామంలోని కొంతమంది రైతుల ఫిర్యాదు మేరకు వరి పొలాలను వెంకటాపురం మండలం వ్యవసాయ అధికారి ఎన్.నవీన్ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి పరిశీలన చేయడం జరిగింది. ఈ సందర్భంగా గత రెండు నెలలుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల కంకి నల్లి ఉధృతి వరిలో గమనించడం జరిగింది.దీనిని నివారించడానికి రైతులు స్పీరోమేసిఫెన్ 1 మిల్లీ లీటరు1 లీటర్ నీటి కలిపి పిచికారి చేసుకోవాలని సూచించడం జరిగింది.అంతేకాకుండా రైతులు వ్యవసాయ సంబంధం సలహాలు సూచనలకు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ అధికారిక వాట్స్ అప్ ఛానల్లో జాయిన్ అవ్వాలని దానిలో సమయానుకూలంగా రైతులకు పంటల తెగుళ్లు, చీడపీడల మీద సూచనలు సలహాలు అందిస్తారని దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరడం జరిగింది . ఈ కార్యక్రమంలో



ఏఈఓ శ్రీ కన్య రైతులు పాల్గొనడం జరిగింది.





# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు



రఘునాథపల్లి అక్టోబర్ 24 మేజర్ న్యూస్ సూర్య:-రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలను దళారులకు అమ్మి మోసపోకుండా ప్రభు త్వం ఇస్తున్న మద్దతు ధరకు ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద విక్రయించుకోవాలని రైతులకు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారు జోడు రాంబాబు పిలుపునిచ్చారు. శుక్రవారం రఘునాథపల్లి, ఇబ్రహీం పూర్, పతేషాపూర్ లలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి తోపాటు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం నష్టాలను భరిస్తూ తెలంగాణ రైతాంగానికి మేలు చేయడానికి వరి ధాన్యమును మొదటి రకానికి 2389 రూపాయలు రెండవ రకానికి 2369 రూపాయలతో పాటు సన్నాలకు 500 రూపాయల బోనస్ ను కూడా కలిపి రైతులకు జమ చేస్తుందని తెలిపారు. గోదావరి జలాలతో నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తూ అభివృద్ధిలో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉంచడానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి మరియు ఎంపీ కడియం కావ్య అనునిత్యం ప్రయత్నం చేస్తున్నారని వారికి నియోజకవర్గ ప్రజలు అండగా నిలబడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్, యువజన నాయకుడు లోనే శ్రవణ్ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహమ్మద్ భాష మియా, జిల్లా నాయకుడు గాదె మహేందర్ రెడ్డి, మహమ్మద్ షబ్బీర్ మియా, మినుముల వెంకట్ రెడ్డి, కడారి రవి తదితరులు పాల్గొన్నారు.



# అన్న కొడుకు పై కత్తితో దాడి

నర్సంపేట అక్టోబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ జిల్లా నర్సంపేట మండలంలోని రాములు తండా గ్రామంలో కుటుంబ కలహాల నేపథ్యంలో సొంత అన్న కొడుకుపై బాబాయ్ దాడి చేసిన ఘటన నర్సంపేట మండలంలోని రాములు తండాలో చోటుచేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం... రాములు తండాకు చెందిన భూక్యా ప్రసాద్కు చిన్నప్పుడే అతని తండ్రి చనిపోయాడు. బాబాయ్ అయిన భూక్యా వీరన్న వీరి ఆలనాపాలన చూస్తున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా గత కొంత కాలంగా ప్రసాద్ తాగుడుకు బానిసైనట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ క్రమంలో వీరి ఇంట్లో తరచుగా గొడవలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. గురువారం సైతం గొడవ జరిగినట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే శుక్రవారం ఉదయం మరోమారు గొడవ జరిగినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ఆగ్రహానికి గురైనట్లు భూక్యా వీరన్న అన్న కొడుకైన ప్రసాద్ పై గొడ్డలితో దాడి చేశాడు. మెడ కిందుగా వీపు ప్రాంతంలో గొడ్డలితో వేటు పడింది. ఈ ఘటనలో ప్రసాద్ తీవ్ర గాయాల పాలయ్యాడు. సమాచారం అందుకున్న నర్సంపేట ఎస్ఐ అరుణ్ హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. రక్తపు మడుగులో ఉన్న భూక్యా ప్రసాద్ను నర్సంపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రసాద్ ఆరోగ్య పరిస్థితికి సంబంధించి పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.



# కోట గుళ్ళు గోశాల గోమాతలకు దాన బస్తాల వితరణ



గణపురం రూరల్ అక్టోబర్ 24 మేజర్ న్యూస్ సూర్య: కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ గోశాల గోమాతలకు గణపురం మండల కేంద్రానికి చెందిన సూర్యదేవర స్రవంతి, కార్తీక్ దంపతుల కుమారుడు ఆరవ్ సాయి జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం దాన బస్తాలను అందజేశారు. జన్మదిన సందర్భంగా వారు స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. గోశాల గోమాతలకు దాన బస్తాలను అందజేసిన కార్తీక్ స్రవంతి దంపతులకు కృతజ్ఞతలు తెలపడంతో పాటు ఆరవ్ సాయి కి కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ జన్మదిన శుభాకాంక్షలు తెలిపింది.

# ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ ప్రీతీమ్ ను కలిసిన వెంకటయ్య



వర్ధన్నపేట అక్టోబర్ 24 మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ రాష్ట్ర ఎస్సి కార్పొరేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు నగరాగారి ప్రీతీమ్ ఇటీవల అల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఎస్సీ విభాగం నేషనల్ కో ఆర్డినేటర్ గా నియమితులైన శుభసందర్భంగా శుక్ర వారం హైదరాబాద్ లోని వారి స్వ గృహములో కాంగ్రెస్ పార్టీ ఎస్సి విభాగం రాష్ట్ర నాయకులు , వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛమందించి శాలువాతో సన్మానించి హృదయపూర్వక హార్థిక శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమములో వరంగల్ ఉమ్మడి జిల్లాల ఎస్సీ విభాగం ఇంచార్జి దబ్బెట రమేష్ , ఎస్సీ విభాగం రాష్ట్ర కార్యదర్శి ఆర్షం అశోక్ ,ఎస్సీ విభాగం జిల్లా నాయకులు ఆరూరి సాంబయ్య లు పాల్గొన్నారు.

# పరీక్షలపై ప్రత్యేక ఫోకస్ పెట్టాలి

## సమయాన్ని వృధా చేసుకోవద్దు

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, అక్టోబర్ 24, మేజర్ న్యూస్: జనగామ మండలం పెంబర్తి గ్రామంలోని మహాత్మా జ్యోతిరావు పూలే బిసి బాలుర గురుకుల పాఠశాల ను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. ముందుగా స్టాఫ్ రూమ్ కి వెళ్లి టీచర్ల అటెండెన్స్ రిజిస్టర్ ను పరిశీలించారు. పాఠశాల పరిసరాలను చూసి ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. అనంతరం టెన్త్ క్లాస్ తరగతి లోకి వెళ్లి విద్యార్థులతో పలు అంశాలపై మాట్లాడారు. సిలబస్ ఎంతవరకు అయింది, ఎలా ప్రిపేర్ అవుతున్నారు, రోజుకి ఎన్ని గంటలు కష్టపడుతున్నారు, స్టడీ అవర్ లో ఏం చదువుతున్నారు, మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా లేదా తదితర వివరాలను ప్రిన్సిపాల్ చంద్రమోహన్ ని అడిగి తెలుసు కున్నారు. పదవ తరగతి పరీక్షలకు ప్రత్యేక కార్యాచరణ పెట్టుకొని ఇప్పటి నుండే ప్రిపేర్ అవ్వాలని,ఏ ఒక్క రోజు సమయం వృధా చేయకూడదన్నారు.ఏ టైంలో చేసేది అదే టైంలో చేయాలని, టైం కి తిని తొందరగా పడుకొని పొద్దున్నే లేవాలన్నారు.హార్డుగా ఉన్న సబ్జెక్టులను ఒకటికి రెండు సార్లు రివిజన్ చేసుకొని స్టడీ హావర్ టైంలో వీక్ ఉన్న సబ్జెక్టు పైన ప్రత్యేకంగా దృష్టి పెట్టాలన్నారు.ఎస్ఏ 1 పరీక్షల్లో ఏ విద్యార్థికి, ఏ ఏ సబ్జెక్ట్ లో ఎన్ని మార్కులు వచ్చాయి అని రిపోర్టును పరిశీలించారు.ఇక్కడ స్కూల్ లో విద్య బాగుందని, వేరే ప్రాంతం నుంచి వచ్చి మీ తల్లిదండ్రులు ఈ స్కూల్లో జాయిన్ చేపించారన్నారు. వారి నమ్మకాన్ని నిలబెట్టే విధంగా మంచిగా కష్టపడి పదవ తరగతి పరీక్షల్లో బాగా మార్కులు వచ్చేలా విద్యార్థులు కష్టపడాలన్నారు.ఉపాధ్యాయులు కుడా పదవ తరగతి విద్యార్థుల మీద ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఏ సబ్జెక్ట్ లో ఏ విద్యార్థి వీక్ గా ఉన్నారో ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలన్నారు.అవసరం ఉన్న విద్యార్థులకు పలు మార్లు రివిజన్ చేస్తూ వారు ఆయా సబ్జెక్ట్ ల్లో రాణించేలా చేయాలన్నారు. కార్యక్రమం లో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.





## చిన్న కాళేశ్వరం భూ సేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

### భూ సేకరణ ప్రక్రియపై అధికారులతో సమీక్ష



భూపాలపల్లి సూర్య ప్రతినిధి అక్టోబర్ 24 మేజర్ న్యూస్:చిన్న కాళేశ్వరం భూ సేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడిఓసి సమావేశ మందిరంలో చిన్న కాళేశ్వరం ప్రాజెక్ట్ మొదటి, రెండు దశలకుభూ సేకరణ ప్రక్రియపై, ఎస్డీసీ, ఎల్ఏ, ఆర్,ఆర్ ఇరిగేషన్, మెగా కంపెనీ విభాగాల అధికారులతో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, చిన్న కాళేశ్వరం చాలా ప్రాధాన్యత కలిగిన ప్రాజెక్టని తెలిపారు. ప్రాజెక్టు పూర్తి చేయడంలో భూ సేకరణను మొదటి ప్రాధాన్యతగా తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భూ సేకరణకు సంబంధించి పెండింగ్లో ఉన్న కేసులు, మ్యుటేషన్ ప్రక్రియలు, పరిహారం చెల్లింపులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.ఎస్డీసీ, భూ సేకరణ, ఆర్ అండ్ ఆర్, ఇరిగేషన్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రాజెక్టు పనుల్లో ఆటంకాలు రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. లబ్ధిదారులకు తగిన పరిహారం అందేలా, పునరావాస కార్యక్రమాలను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. ప్రాజెక్టు పురోగతిపై ప్రతి వారం సమీక్షలు నిర్వహించి, ప్రగతిని అప్డేట్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఎస్డీసి రమేష్, సర్వే అండ్ ల్యాండ్ రికారడ్స్ ఏడి కుసుమ కుమారి, ఇరిగేషన్, మెగా కంపెనీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ సాంకేతిక సంస్థ వరంగల్ లో మొదలైన టెక్నాజిన్ 2025

కాజీపేట అక్టోబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య) టెక్నాజిన్ 2025 ఏన్ ఐ టి వరంగల్లో ప్రారంభించబడింది. చీనాబ్ నదిపై ప్రపంచంలోని అత్యంత ఎత్తైన రైల్వే వంతెనపై అంతర్దృష్టులను కలిగి ఉన్న ఆవిష్కరణ మరియు ఇంజినీరింగ్ ఎక్సలెన్స్ను జరుపుకోవడం వరంగల్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఏన్ ఐ టి డబ్ల్యూ ) తన ఫ్లాగ్షిప్ వార్షిక టెక్నికల్ ఫెస్టివల్ టెక్నాజిన్ 2025ను వైభవంగా ప్రారంభించింది. ప్రారంభ సెషన్లో అధికారిక టెక్నాజిన్ 2025 వీడియో, మునుపటి ఎడిషన్ల నుండి సంగ్రహావలోకనం మరియు ఈ సంవత్సరం ప్రధాన ఈవెంట్లు మరియు ఆకర్షణల ప్రివ్యూను ప్రదర్శించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా, ఏన్ ఐ టి వరంగల్కు చెందిన గౌరవనీయ పూర్వ విద్యార్థి (సివిల్ డిపార్ట్మెంట్ నుండి యం.టెక్ జియోటెక్నికల్ ఇంజినీరింగ్) మరియు ఇయిస్సీ బెంగళూరు నుండి గౌరవనీయులైన ప్రొఫెసర్ ప్రొఫెసర్ జి. మాధవి లత పాల్గొన్నారు. జనరల్ సెక్రటరీ (టెక్నికల్) డా. యు. వెంకన్న తన ప్రసంగంలో, సృజనాత్మకత, సహకారం మరియు సాంకేతిక నైపుణ్యాన్ని పెంపొందించడంలో టెక్నోజియన్ నిబద్ధతను నొక్కి చెప్పారు. అతను ప్రాజెక్ట్ ఎక్స్పో, ఉమెన్ ఇన్ టెక్ ఫోరమ్ మరియు బ్లేజ్ – జాతీయ స్థాయి గేమింగ్ మరియు కోడింగ్ మారథాన్ వంటి కీలక ఈవెంట్లను హైలైట్ చేశాడు. డీన్ (విద్యార్థి సంక్షేమం) డాక్టర్ కె కిరణ్ కుమార్ ముఖ్య అతిథికి సాదర స్వాగతం పలికారు మరియు టెక్నోజియాన్ను ఇంజనీరింగ్ స్ఫూర్తికి నిజమైన వేడుకగా మార్చడంలో విద్యార్థులు మరియు అధ్యాపకుల కృషిని కొనియాడారు. 2001లో స్థాపించబడిన, టెక్నాజిన్ భారతదేశంలోని ప్రముఖ విద్యార్థుల–ఆధారిత సాంకేతిక పండుగలలో ఒకటిగా పరిణామం చెందింది. 2025 ఎడిషన్లో వివిధ సంస్థల నుండి సుమారు 7000 మంది విద్యార్థులు పాల్గొన్నారు, ఇది దాని జాతీయ స్థాయికి మరియు ఖ్యాతికి నిదర్శనం. ఈవెంట్ ఆర్కెస్ట్రేటింగ్లో నాయకత్వం వహించినందుకు ఎస్ ఏ సి ప్రెసిడెంట్ మరియు వైస్ ప్రెసిడెంట్లకు ప్రత్యేక ప్రశంసా పత్రం అందించబడింది. ప్రొఫెసర్ పి. రాధా కృష్ణ, డీన్ ఫ్యాకల్టీ వెల్ఫేర్, మొత్తం టెక్నాజిన్ ఆర్గనైజింగ్ టీమ్కి వారి అంకితభావం మరియు వృత్తి నైపుణ్యానికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఏన్ ఐ టి వరంగల్ డైరెక్టర్, వ్యక్తిగతంగా హాజరు కాలేకపోయినప్పటికీ, టెక్నోజియన్ 2025 ద్వారా ఆవిష్కరణ, నాయకత్వం మరియు వాస్తవ–ప్రపంచ ఇంజనీరింగ్ నైపుణ్యాన్ని ప్రోత్సహించినందుకు విద్యార్థులు మరియు



అధ్యాపకులను అభినందిస్తూ వర్చువల్ గా సభను ఉద్దేశించి ప్రసంగించారు. ఈవెంట్ అవలోకనం ఈ సంవత్సరం టెక్నాజిన్ హోస్ట్లు: ప్రధాన క్లబ్ల ద్వారా 23 ఈవెంట్లు డిపార్ట్మెంటల్ సొసైటీల ద్వారా, 31 ఈవెంట్లు విభిన్న శ్రేణి వర్క్షాప్లు, నిపుణుల ఉపన్యాసాలు మరియు పోటీలు కీ ముఖ్యాంశాలు ది బ్లేజ్: జాతీయ స్థాయి గేమింగ్ మరియు కోడింగ్ మారథాన్ షార్క్ ట్యాంక్ 2.0: ఇన్నోవేషన్ మరియు ఎంటర్ప్రెన్యూర్షిప్ షోకేస్ రాకెట్ డిజైన్ మరియు లాంచ్ (లాంచ్ప్యాడ్): మోడల్ రాకెట్ల ప్రదర్శన బాంబ్స్ అవే: ఎయిర్ప్లేన్ మోడల్ రెండు రోజుల్లో నిర్మించబడింది స్కూప్ స్టాప్: ఐస్ క్రీం తయారీ సవాలు మెటాల్యూషన్: స్వీయ–స్వస్థత పదార్థాలు మరియు స్మార్ట్ మిశ్రమాల ప్రదర్శన భూకంప–నిరోధక బిల్డింగ్ డిజైన్ ఛాలెంజ్ అనధికారిక ఈవెంట్లు: అన్ని ప్రధాన ఇంజనీరింగ్ విభాగాలను కవర్ చేస్తుంది ఈ సంఘటనలు టెక్నాజిన్ యొక్క ఆవిష్కరణ, నాయకత్వం మరియు సృజనాత్మకత యొక్క స్ఫూర్తిని కలిగి ఉంటాయి – పాల్గొనేవారికి మరపురాని సాంకేతిక అనుభవాన్ని అందిస్తాయి. చీనాబ్ నదిపై ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే వంతెన ఇంజనీరింప్ ముఖ్య అతిథి నిపుణుల ఉపన్యాసం టెక్నాజిన్ 2025 ప్రారంభ కార్యక్రమాలలో భాగంగా, నిట్ వరంగల్ (యం.టెక్ ఇన్ జాటెక్నికల్ ఇంజనీరింగ్, డిపార్ట్మెంట్ అఫ్ సివిల్ ఇంజనీరింగ్) మరియు బెంగుళూరులోని భారతీయ విజ్ఞాన సంస్థ (ఇయిస్సీ)లో విశిష్టమైన ప్రొఫెసర్ జి. మాధవి లత, వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన ప్రొఫెసర్ జి. మాధవి లతచే జ్ఞానోదయమైన ఉపన్యాసాన్ని అందించారు. ప్రొఫెసర్ మాధవి లత తన 17 ఏళ్ల సుదీర్ఘ ప్రమేయం నుండి చినాబ్ నదిపై ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే వంతెనను నిర్మించడం, డిజైన్ చేయడం మరియు ఆధునిక భారతదేశం యొక్క అత్యంత ప్రసిద్ధ ఇంజనీరింగ్ విజయాలలో ఒకటైన దాని గురించి తన విశేషమైన అనుభవాలను మరియు అంతర్దృష్టులను పంచుకున్నారు. చీనాబ్ నదీగర్భం పైన 359 మీటర్ల ఎత్తులో రైల్వే బ్రిడ్జిని నిర్మించడం జమ్మూ మరియు శ్రీనగర్లను రైలు మార్గంలో కలిపే భారతదేశపు శతాబ్దపు కలను సాకారం చేయడంలో కష్టతరమైన దశలలో ఒకటిగా అభివర్ణించారు. బ్రిడ్జి ఎత్తు మరియు కొలతలు, ఏటవాలులు, కఠినమైన భూభాగం, దగ్గరి అంతరం ఉన్న కీళ్లతో కూడిన భిన్నమైన మరియు అనిసోట్రోపిక్ రాక్ మాస్, దిగువన ఉన్న నది ఉనికి మరియు ప్రాంతం యొక్క ప్రతికూల వాతావరణ మరియు భూకంప పరిస్థితులపై ప్రొఫెసర్ లత ఎదుర్కొన్న భయంకరమైన సవాళ్లను వివరించారు. తవ్వకం ద్వారా వెల్లడైన భౌగోళిక మరియు జియోటెక్నికల్ వాస్తవాలకు అనుగుణంగా డైనమిక్గా నిర్మాణ సమయంలో వంతెన రూపకల్పన నిరంతరం అభివృద్ధి చెందిందని ఆమె వివరించారు. మొత్తం వంతెన రకం మరియు స్థానం స్థిరంగా ఉన్నప్పటికీ, అన్ని ఇతర పారామితులు – పీర్ కొలతలు, పునాది రకాలు మరియు నిర్మాణ వివరాలతో సహా – సైట్ పరిస్థితులకు ప్రభావవంతంగా ప్రతిస్పందించడానికి అనువైనవిగా ఉంచబడ్డాయి. తన ప్రసంగం ద్వారా, ప్రొఫెసర్. మాధవి లత విపరీత పరిస్థితుల్లో ఇంజనీరింగ్ అనుకూలత, ఆవిష్కరణ మరియు సమస్యలను పరిష్కరించడంలో లోతైన పాఠాలను అందించారు. అటువంటి స్మారక ప్రాజెక్ట్ యొక్క విజయం డిజైన్ ఖచ్చితత్వం, ఫీల్ నిర్ణయాలు మరియు సహకార నైపుణ్యం మధ్య సమన్వయం నుండి ఉద్భవించిందని ఆమె నొక్కిచెప్పారు. ఆమె ప్రెజెంటేషన్ విద్యార్థులు మరియు అధ్యాపకులను బాగా ప్రేరేపించింది, ఇంజనీరింగ్ ప్రాక్టీస్లో సాంకేతిక నైపుణ్యం, పట్టుదల మరియు నిరంతర అభ్యాసం యొక్క విలువను బలోపేతం చేసింది. ఈ ఉపన్యాసం టెక్నాజిన్ 2025 యొక్క ముఖ్యాంశంగా రూపొందించబడింది, ఇది అనుభవపూర్వక అభ్యాసాన్ని ప్రోత్సహించడం, పరిశ్రమ–అకాడెమియా నిశ్చితార్థం మరియు దేశం యొక్క అవస్థాపన ల్యాండ్స్కేప్ను ఆకృతి చేయడంలో కొనసాగుతున్న విశిష్ట పూర్వ విద్యార్థుల విజయాలను జరుపుకోవడంలో నిట్ వరంగల్ యొక్క నిబద్ధతను ప్రతిబింబిస్తుంది అని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ వరంగల్ డీన్ అన్నారు.

# ప్రభుత్వ బడుల పై ఎమ్మెల్యే నజర్

### ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్
### వరుస తనిఖీలతో విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం
### మోడల్ స్కూల్ లో ఇద్దరి టీచర్ల ను బదిలీ చేయాలని ఆదేశం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 24,మేజర్ న్యూస్ (సూర్య): విద్యార్థులకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.జిల్లా లో ప్రభుత్వ గురుకులాలు, బడులపై పని తీరు పై ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ దృష్టి పెట్టారు. మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలో అనంతరంలో ఉన్న మోడల్ స్కూల్ పరిస్థితులపై ఎమ్మెల్యే మురళీ నాయక్ ఆగ్రహం వ్యక్తం చేశారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యా రంగానికి ప్రాధాన్యతనిస్తోందని, విద్యా వ్యవస్థను బలోపేతం చేయడంలో ఎవ్వరూ ఆటంకం కలిగించకూడదని ఎమ్మెల్యే హెచ్చరించారు.టీచర్ల మధ్య విభేదాలు, పాఠశాలపై నిర్లక్ష్యం చూపడం బాధాకరమని వ్యాఖ్యానించారు.తనిఖీ సందర్భంగా నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఇద్దరు ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని డీఈవోకు ఆదేశాలు జారీ చేశారు.గతం లో ఎన్నడూ లేని విధంగా రేవంత్ ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తు కోసం పని



చేస్తోందని,ఉపాధ్యాయులు కూడా ఆ బాధ్యతను గుర్తుంచుకోవాలన్నారు. మోడల్ స్కూల్ అంటే అందరికీ ఆదర్శం కావాలని, సమస్యల కేంద్రంగా మారకూడదని హెచ్చరించారు.





## నగర రహదారుల సమాచార

# నమోదుకు ఆప్ రూపొందించండి

### బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్
### ఐసిసిసి కేంద్రం లో ఆకస్మికం గా పర్యటన

వరంగల్ టౌన్, అక్టోబర్ 24 ,మేజర్ న్యూస్ సూర్య: నగరం లోని రహదారుల సమాచార నమోదుకు ఆప్ రూపొందించాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయం లో గల ఐసిసిసి కేంద్రాన్ని కమిషనర్ ఆకస్మికం గా సందర్శించి చెత్త వాహన కదలికల సమాచారాన్ని అడిగి తెలుసుకొని సమర్థవంతం గా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ ప్రధాన కార్యాలయం లో గల ఐసిసిసి కేంద్రం లో తెర ల పైన చెత్త తరలింపు వాహనాల కదలికలను ట్రాన్స్ఫర్ స్టేషన్ లలో కొనసాగుతున్న పనితీరు జిపిఎస్ ట్రాకింగ్ తో పాటు నగరం లోని పలు పార్కింగ్ ప్రాంతాల





ను పరిశీలించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ ఐసిసిసి కేంద్రం ద్వారా వచ్చిన సమాచారాన్ని క్షేత్ర స్థాయిలో రివిల్ చేయాలని తెలిపారు. పోతన నగర్ సెకండ్ ట్రాన్స్ఫర్ ఫర్ స్టేషన్ కు వాహనాలు ఏ విధంగా వెళుతున్నాయి అని వాల్ వీడియో లలో పరిశీలించారు. ఐసిసిసి కేంద్ర సిబ్బంది తో మాట్లాడిన కమిషనర్ చేయాల్సిన పని విధి విధానాలను అడిగి తెలుసు కున్నారు. నగరం లోని అన్ని ప్రాంతాలకు వెంటనే రూట్ మ్యాప్ ను ఆప్టిమైజేషన్ చేసుకుని పెట్టాలని, ఇందుకోసం ప్రత్యేకం గా అప్లికేషన్(అప్) తయారు చేసుకుని సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఇందులో వాహనాల మరమ్మతులకు సంబంధించిన సమాచారం అందుబాటులో ఉండాలని , ఏ వాహనం ఎక్కడ ఆగిన వెంటనే అలర్ట్ వచ్చే విధం గా ఉండాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమం లో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, ఐ టి మేనేజర్ రమేష్, ఐసిసిసి ఇంచార్జి తేజస్వి, డిజిటల్ ఇంజనీర్ నవ్య తదితరులు పాల్గొన్నారు



## క్లీన్ సిటీ గా
## మానుకోటను తీర్చిదిద్దాలి

### ఎమ్మెల్యే డా.భూక్య మురళి నాయక్
### మున్సిపాలిటీ అధికారులతో ఎమ్మెల్యే
### అపరిశుభ్రంగా ఉంటే చర్యలు తప్పవు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 24,మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ మున్సిపాలిటీని క్లీన్ సిటీ గా రూపొందించడానికి ప్రతి ఒక్కరు కృషిచేయాలని ఎమ్మెల్యే డా.భూక్య మురళి నాయక్ అన్నారు. మహబూబాబాద్ మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ అధికారులతో రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్సిపాలిటీ లో ప్రతి ఒక్క వార్డు ప్రతి రోజు పరిశుభ్రంగా ఉండేలా పని చేయాలని అన్నారు. ప్రతి రోజు సేకరించిన చెత్తను కుప్పలు ,తెప్పలు గా పడేయవద్దని ఏ రోజు చెత్తను ఆ రోజు డంపింగ్ యార్డులో పడేయాలని ఆదేశించారు. అంతే కాకుండా మహబూబాబాద్ లో ప్లాస్టిక్ రహిత మనుకోటకై మున్సిపాలిటీ లో ప్లాస్టిక్ పై అవగాహన కల్పించాలన్నారు.మున్సిపాలిటీలో ఇప్పటికే సిబ్బంది సరిపోవడం లేదు అని చెపుతూ ఒక్కొక్క అధికారి వారికి అసిస్టెంట్ లను నియమించుకుని పనులు చేస్తున్నట్లు నా దృష్టికి వచ్చిందని ఇక ముందు నుండి ఎవరు చేయాల్సి పనినే వారు నిర్వర్తించాలనీ ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ టోప్రో , కమిషనర్ రాజేశ్వర్, డిఈ ఉపేందర్,మున్సిపల్ అధికారులు, తదిపరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ను కలిసిన ఆర్‌డిఓ



వరంగల్, అక్టోబర్ 24, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ ఆర్డిఓ గా పదవి బాధ్యతలు చేపట్టిన టి.సుమా శుక్రవారం జిల్లా కలెక్టర్ డా.సత్య శారద ను. కలెక్టర్ కార్యాలయం లో మర్యాద పూర్వకం గా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భం గా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆర్ డి ఓ కు శుభాకాంక్షలు తెలిపారు. ప్రస్తుతం వరంగల్ ఆర్ డి ఓ గా నియమితులైన సుమా గతం లో పాల్వంచ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (ల్యాండ్ ఆక్విజెషన్) గా సేవలు అందించారు.

## ముప్పై ఏళ్ల రాజకీయ జీవితంలో నేను ఏనాడూ

# రౌడీయిజం, భూ కబ్జాలు చేయలేదు




**కల్వకుంట్ల కుటుంబం తెలంగాణను కోలుకోకుండా నాశనం చేసింది**

**15ఏళ్ళు చేతకాని దద్దమ్మల చేతిలో నియోజకవర్గం నష్టపోయింది**

**అభివృద్ధిలో నాతో పోటీ పడలేని వారే నాపై విమర్శలు చేస్తారు**

**మాజీ ఉపముఖ్యమంత్రి ,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

స్టేషన్ ఘనపూర్, అక్టోబర్ 24,మేజర్ న్యూస్(సూర్య):తన ముప్పై ఏళ్ల రాజకీయ జీవితంలో ఏనాడు రౌడీయిజం, భూకబ్జాలకు,అవినీతికి పాల్పడ లేదని మాజీ ఉపముఖ్యమంత్రి,ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలపడమే లక్ష్యంగా పని చేస్తున్నానన్నారు. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని 5566. 15కిలోమీటర్ల ఆర్ అండ్ బి హ్యామ్ రోడ్ల అభివృద్ధికి 10వేల 547.38 కోట్లు మంజూరు చేసిందని అందులో మొదటి విడతలోనే స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలో 8రోడ్లు 91.55 కిలోమీటర్లు 171.82కోట్లు మంజూరయ్యాయని పేర్కొన్నారు. ఇందులో ప్రధానంగా నారాయణగి నుండి కొత్తకొండ వరకు 6.32 కోట్లు, మడికొండ నుండి నారాయణగిరి రోడ్ వరకు 17.93కోట్లు, చిన్నపెండ్యాల నుండి తరిగొప్పుల వరకు 46.03 కోట్లు, చిన్నపెండ్యాల లో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు, నెల్లుట్ల నుండి నాంచారిమడూర్ వరకు 13.20కోట్లు, ఘనపూర్ నుండి వర్ధన్నపేట వరకు 40.77 కోట్లతో నాలుగు లైన్ల రహదారి నిర్మాణం అలాగే ఘనపూర్ నుండి నమిలిగొండ వరకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు, రఘునాథపల్లి నుండి కంచనపల్లి వరకు 16.94కోట్లు, జఫర్ గడ్ నుండి సూరారం వరకు 13.60కోట్లు, జఫర్ గడ్ లో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు, ఉప్పుగల్ నుండి తిమ్మంపేట వరకు 17.03 కోట్లు మొత్తం 91.55 కిలోమీటర్లు 171.82 కోట్లు మంజూరు అయ్యాయని వివరించారు . నియోజకవర్గంలోని 7మండలాలలో 23పంచాయతీ రాజ్ హ్యామ్ రోడ్లు 141.11కిలోమీటర్లకు 140కోట్లు మంజూరు అయ్యాయని తెలిపారు. వీటితో పాటు గిరిజన శాఖ నుండి నియోజకవర్గంలోని 13రోడ్లకు 20కోట్లు మంజూరయ్యాయని తెలిపారు.స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం గత 15ఏళ్ళు చేతకాని దద్దమ్మల చేతిలో చాలా నష్టపోయిందని ఆరోపించారు. జరిగిన నష్టాన్ని తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుండి సాధ్యమైనంత వరకు పూడ్చే ప్రయత్నం చేస్తున్నాని అన్నారు. పసలేని, పనికిరాని వాళ్ళు చేసే విమర్శలను పట్టించుకోవాల్సిన అవసరం కూడా తనకు లేదని విమర్శించారు. కల్వకుంట్ల కుటుంబం తెలంగాణను కోలుకోకుండా నాశనం చేసిందని ముందు వాళ్ళ కుటుంబాన్ని చక్కదిద్దుకోవాలని సూచించారు. వాళ్ల విమర్శలకు సమాధానం చెప్పాల్సిన అవసరం తనకు లేదని స్పష్టం చేశారు. కొండా సురేఖ సమస్య సమసిపోయిందని ఇప్పుడు ఆ విషయంపై మాట్లాడడానికి ఏమి లేదని అన్నారు. అభివృద్ధిలో తనతో పోటీ పడలేకనే తనపై విమర్శలు చేస్తారని ఆరోపించారు. వచ్చే 2ఏళ్లలో మంజూరు అయిన అభివృద్ధి పనులన్నింటిని పూర్తి చేసి ప్రజల ముందుకు తీసుకువస్తానని అన్నారు. అందుకు నియోజకవర్గ ప్రజల భాగస్వామ్యం, సహకారం ఉండాలని కోరారు. నియోజకవర్గానికి మంజూరు అభివృద్ధి పనులను స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజల్లోకి



బలంగా తీసుకువెళ్లాలని, స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతీ గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగురావేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నియోజకవర్గ అభివృద్ధికి అడిగిన వెంటనే నిధులు మంజూరు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నియోజకవర్గ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సీఎం ఏ ఆటంకం లేకుండా 5 సంవత్సరాలు సీఎం గా ఉండాలని ఎమ్మెల్యే కోరారు.అనంతరం సీఎం చిత్రపటానికి పాలభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా గ్రంధాలయ చైర్మెన్ మారుజోడు రాంబాబు,మార్కెట్ ఛైర్పర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి,చిల్పూర్ గుట్ట ఛైర్మెన్ పొట్లపల్లి శ్రీధరరావు,మార్కెట్ వైస్ చైర్మన్ నూకల ఐలయ్య,బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు మంచాల ఎల్లయ్య,బ్లాక్ కాంగ్రెస్ ఇంచార్జ్ నాగరబోయిన శ్రీరాములు,స్టేషన్ ఘనపూర్, చిల్పూర్ మండలాధ్యక్షులు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి, గడ్డమీది సురేష్ ,పీఏసీఎస్ వైస్ చైర్మన్ చిర్ర నాగరాజు, జిల్లా నాయకులు చింత ఎల్లయ్య, తెల్లాకుల రామకృష్ణ, మాదిరెడ్డి రాఘవరెడ్డి, సింగపురం వెంకటయ్య, నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

---

## మేడారం భక్తులకు నిరంతర విద్యుత్ సరఫరా

**విద్యుత్ శాఖ ఆపరేషన్ డైరెక్టర్ మధుసూదన్**

**ప్రాజెక్టు డైరెక్టర్ మోహన్ రావు**



తాడ్వాయి అక్టోబర్ 24మేజర్ న్యూస్ సూర్య : మేడారం వచ్చే భక్తులకు మెరుగైన విద్యుత్ సేవలు అందించడంమే లక్ష్యంగా కృషి చేస్తామని ఆపరేషన్ డైరెక్టర్ మధుసూదన్, ప్రాజెక్టు డైరెక్టర్ మోహన్ రావు లు శుక్రవారం మేడారం పరిసరాలలో విద్యుత్తు లైన్లను ట్రాన్స్ఫార్మర్లను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేడారం పరిసరాలలో 259 ట్రాన్స్ఫార్మర్లు, నూతన లైన్స్, 911 పోల్స్, 61 కిలోమీటర్ల మేర ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎప్పటికప్పుడు ప్రమాదాలు నివారించేందుకు 350 మంది సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు.పసర నుంచి మేడారం, తాడ్వాయి నుంచి మేడారం నిరంతర విద్యుత్ సరఫరా చేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సి ఈ ఆపరేషన్ రాజా మోహన్, ఏసీ మల్హార్ నాయక్ ,డిఈ నాగేశ్వరరావు, సదానందం, ఏఈలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

---

## విద్యార్థులను కుటుంబ సభ్యుల్లా భావించాలి

**నాణ్యమైన భోజనాన్ని అందించాలి**

**జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి , సీనియర్ సివిల్ జడ్జి ఏ.నాగరాజ్**

**మండలంలో వివిధ పాఠశాల ఆకస్మిక తనిఖీ**

గణపురం,అక్టోబర్ 24 మేజర్ న్యూస్ సూర్య:విద్యార్థులను కుటుంబ సభ్యుల్లా భావించాలనీ నాణ్యమైన భోజనాన్ని అందించాలని జిల్లాన్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి , సీనియర్ సివిల్ జడ్జి ఏ.నాగరాజు అన్నారు. శుక్రవారం ఆయన గణపురం మండలంలోని గాంధీనగర్ మహాత్మ జ్యోతిబాపూలే మండల కేంద్రంలోని పీఎం శ్రీ మోడల్ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన వంటగదులను, డైనింగ్ హాల్స్, టాయిలెట్స్ తరగతి గదులను పరిశీలించారు. అనంతరం జడ్జి మాట్లాడుతూ పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని మంచి నాణ్యతమైన భోజనం అందించాలని ,మంచి చదువు బోధించాలని, స్కూల్ ప్రిన్సిపాల్ లకు సూచించారు. అలాగే విద్యార్థులతో మాట్లాడుతూ బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలన్నారు.



లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని వాటిని సాధించడంకోసం పరిశ్రమించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ రేఖ అశోక్, న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్ లు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలి




## ప్రజా విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయాలి

## వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, అక్టోబర్ 24, మేజర్ న్యూస్ సూర్య: ప్రజావాణి ద్వారా అందే ప్రతి ఫిర్యాదు పట్ల సకాలంలో స్పందించి తక్షణ పరిష్కారం ఇవ్వడం ద్వారా ప్రజా విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. శుక్రవారం ప్రజావాణిలో స్వీకరించే ఫిర్యాదులను వేగవంతంగా, పారదర్శకంగా పరిష్కరించేందుకు రూపొందించిన ప్రత్యేక ఆన్లైన్ డ్యాష్బోర్డ్ డెమోను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద కలెక్టరేట్లో పరిశీలించారు. ఫిర్యాదుల స్వీకరణ, వాటి విభజన, సంబంధిత శాఖలకు రవాణా మరియు పరిష్కార స్థితిని ట్రాక్ చేయడం వంటి ప్రక్రియలను డ్యాష్బోర్డ్ ద్వారా ఒకే వేదికలో సులభంగా పర్యవేక్షించవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ, ప్రజావాణి ద్వారా అందే ప్రతి ఫిర్యాదు పట్ల సకాలంలో స్పందించి, తక్షణ పరిష్కారం ఇవ్వడం ద్వారా ప్రజా విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయాలన్నారు .డ్యాష్బోర్డ్ పనితీరును మరింత సమర్థవంతంగా, వినియోగదారుని సౌలభ్యానికి అనుగుణంగా తీర్చిదిద్దేందుకు పలు సూచనలు చేశారు.సమావేశంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, సంబంధిత విభాగాధిపతులు, ఐటీ విభాగ అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వ్యాస ఆవాస ఆశ్రమంలో జన్మదిన వేడుకలు

## ఆశ్రమానికి సామాగ్రి బహుకరణ






జన్మదిన వేడుకల్లో గుడ్డేటి నరేష్, రాజేందర్ అద్దంకి ప్రసాద్ అశోక్ కుటుంబ సభ్యులు కార్తీక్ సూర్యదేవర,స్రవంతి,విజయలక్ష్మి లు పాల్గొన్నారు.




గణపురం,అక్టోబర్ 24 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండల కేంద్రానికి చెందిన సూర్యదేవర స్రవంతి, కార్తీక్ దంపతుల కుమారుడు ఆరవ్ సాయి జన్మదిన వేడుకలు హంటర్ రోడ్ లోని వ్యాస ఆవాస ఆశ్రమం లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వి కెన్ డు ఎన్జీవో ఆధ్వర్యంలో' ఆధ్వర్యంలో సూర్యదేవర ఆరవ్ సాయి జన్మదిన వేడుకలు నిర్వహించారు. జన్మదినాన్ని పురస్కరించుకొని ఆశ్రమానికి కావలసిన సామాగ్రిని వస్తువులను అనంతరం సామూహిక భోజనం స్వీట్ల పంపిణీ కార్యక్రమం చేశారు.ఈ







# జిల్లా కలెక్టర్ తో సమావేశమైన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



వరంగల్, అక్టోబర్ 24, మేజర్ న్యూస్ సూర్య:వరంగల్ జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, కేంద్ర ప్రభుత్వ నిధుల వినియోగం, ప్రత్యేక ప్రాజెక్టుల పురోగతిపై కలెక్టరేట్ లో శుక్రవారం జిల్లా కలెక్టర్ సత్య శారదతో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కేంద్రం నుంచి మంజూరైన పలు స్కీములు, ప్రజాప్రయోజన పనులపై వివరాలు తెలుసుకున్నారు. ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ వరంగల్ జిల్లా అభివృద్ధి వేగం మరింత పెంచడానికి కేంద్ర నిధులను సమర్థవంతంగా వినియోగించాలన్నారు. పెండింగ్లో ఉన్న ఫైళ్ళను వెంటనే క్లియర్ చేసి ప్రజా సమస్యలను తక్షణం పరిష్కరించాలన్నారు. జిల్లాలో రహదారులు, నీటి పారుదల, విద్య, ఆరోగ్య విభాగాల్లో ప్రాధాన్యత ఆధారంగా కేంద్ర ప్రభుత్వం నుండి అదనపు నిధులు కేటాయించేలా ప్రయత్నాలు చేస్తానని ఎంపీ డా. కడియం కావ్య తెలిపారు. వరంగల్ అభివృద్ధి విషయంలో వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో తన గళాన్ని వినిపిస్తానని ఎంపీ స్పష్టం చేశారు. జిల్లా ప్రజలు ఆశిస్తున్న అభివృద్ధి దిశగా కృషి చేస్తానని ఎంపీ పేర్కొంటూ, వరంగల్ను జాతీయ స్థాయిలో ముందుకు తీసుకెళ్లడమే తన లక్ష్యం అని తెలిపారు.

## వైన్ షాపుల టెండర్లకు సోమవారం డ్రా

## ఎక్సైజ్ సీఐ నరేష్



నర్సంపేట అక్టోబర్ 24,మేజర్ న్యూస్ (సూర్య): 2025 - 27 సంవత్సరాలకు గాను నర్సంపేట వైన్ షాపుల నిర్వహణ కు సంబంధించి ఆసక్తి గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని అందుకు నర్సంపేట ఎక్సైజ్ స్టేషన్ పరిధి లో 22 షాపులకు గాను మొత్తం 755 దరఖాస్తులు రావడం జరిగిందని. ఈ టెండర్లకు సంబంధించిన సోమవారం రోజున వరంగల్ కలెక్టర్ ఆధ్వర్యంలో నాని గార్డెన్స్, ఉర్సుగుట్ట దగ్గర, వరంగల్ నందు దరఖాస్తుదారులందరి సమక్షంలో డ్రా తీయడం జరుగుతుందని నర్సంపేట ఎక్సైజ్ నరేష్ తెలిపారు. దరఖాస్తుదారులందరూ సోమవారం రోజున ఉదయం 9 గంటలకు హాజరు కావలన్నారు.

# అంగన్వాడి కేంద్రాలలో పిల్లల హాజరు శాతం పెంచాలి

### సామ్, మామ్ పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 24,మేజర్ న్యూస్ (సూర్య): అంగన్వాడి కేంద్రాలలో పిల్లల హాజరు శాతం పెంచాలనీ,సామ్, మామ్ పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని,అంగన్వాడి కేంద్రాలలో ఎడ్యుకేషన్, హెల్త్ న్యూట్రిషన్, సానిటేషన్ తదితర అంశాలపై ప్రణాళిక ప్రకారం ముందుకు సాగాలనీ జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, జిల్లా వెల్ఫేర్ అధికారిని సబిత,లతో కలిసి జిల్లా లోని స్త్రీ శిశు సంక్షేమ శాఖ శాఖ అంగన్వాడి సిడిపిఓలు, సూపర్ వైజర్స్, టీచర్లతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో (1435) అంగన్వాడి కేంద్రాలలో ఎడ్యుకేషన్, న్యూట్రిషన్, హెల్త్, శానిటేషన్ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అంగన్వాడి కేంద్రాలలో పిల్లలు, సిబ్బంది హాజరు శాతం పక్కాగా గమనించాలని సూచించారు, జిల్లాలో సామ్ (188),



మామ్ (840) లపై దృష్టి పెట్టాలని, అంగన్వాడి కేంద్రాలలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ పౌష్టిక ఆహారం అందించాలని, ఉదయం9, 10,11, గంటలకు షెడ్యూల్ ప్రకారం ఆన్లైన్ ద్వారా హాజరు వివరాలను పరిశీలించాలని ఆదేశించారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పోషణ పథకాలపై రూపొందించే కార్యక్రమాలను పక్కాగా నిర్వహించాలని సూచిం చారు .కేంద్రాల ద్వారా అందించే పౌష్టిక ఆహారం కోడిగుడ్లు, బాలామృతం, రైస్, తదితర ఆహార పదార్థాలను పిల్లలు, గర్భిణీలు, బాలింతలకు క్రమం తప్పకుండా అందించాలని సూచించారు.పిల్లలకు బేసిక్ లెర్నింగ్ ఎడ్యుకేషన్ను పూర్తిస్థాయిలో అందించాలని అందుకు టీచర్లు ప్రత్యేకంగా దృష్టి సారించాలని అన్నారు, స్టడీ మెటీరియల్ పిల్లలకు పంపిణీ చేస్తూ ప్రాక్టికల్స్ విధానం ద్వారా వారి మేదస్సును వెలికితీయాలన్నారు.జిల్లా ఆరోగ్యశాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ సమన్వయంతో కలిసి పిల్లల యొక్క ఆరోగ్య పరిస్థితులను షెడ్యూల్ ప్రకారం గమనిస్తూ ఉండాలని ఆయన ఆదేశించారు. హెల్త్ ఎడ్యుకేషన్ న్యూట్రిషన్ అందించే విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకుంటానని ఆయన సూచించారు.అంగన్వాడి సిడిపివోలు, సూపర్వైజర్లు క్షేత్రస్థాయిలో పక్కాగా ప్రతి కేంద్రాలను తనిఖీ చేసి రిజిస్టర్ లను పరిశీలించి ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తేవాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా వెల్ఫేర్ అధికారిని సబిత, శిరీష, ఎల్లమ్మ, నీలోఫర్, కమల, లక్ష్మి, డాక్టర్ ప్రత్యూష, ఆస్పిరేషనల్ బ్లాక్ అధికారి శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్స్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్





హనుమకొండ , అక్టోబర్ 24, మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ పెద్దమ్మగడ్డ సమీపంలో ఉన్న ట్రైబల్ వెల్ఫేర్ కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్స్ ను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థినులతో కలెక్టర్ మాట్లాడారు. ఎంపీసీ, బైపీసీ విద్యార్థినులకు అందిస్తున్న నీట్, జేఈఈ మెయిన్స్, అడ్వాన్స్ కోచింగ్ గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కళాశాలలోని కంప్యూటర్ ల్యాబ్ ను పరిశీలించారు. అదేవిధంగా కిచెన్ షెడ్ ను పరిశీలించి విద్యార్థినులకు మెనూ ప్రకారం భోజన సౌకర్యాన్ని కల్పిస్తున్నారా అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట హనుమకొండ జిల్లా డిటిడిఓ ప్రేమ కళ, ఆర్సిఓ డీఎస్ వెంకన్న, ప్రిన్సిపల్ పద్మిని, అధ్యాపకులు పాల్గొన్నారు.



# సీసీఐ కేంద్రాల్లోనే పత్తి ని అమ్మండి

### కపాస్ కిసాన్ ఆప్ లో స్లాట్ బుకింగ్ తప్పనిసరి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, అక్టోబర్ 24, మేజర్ న్యూస్: పత్తిని సిసిఐ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. శుక్రవారం జనగామ మండలం లోని, ఓబుల కేశవపూర్ గ్రామం నందు గల శ్రీ వేంకటేశ్వర కాటన్ ఇండస్ట్రీస్ నందు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ2025-26 సంవత్సరానికి గాను కేంద్ర ప్రభుత్వం పత్తి పంటకు కనీస మద్దతు ధర క్వింటాలుకు రూ. 8,110 గా నిర్ణయించిందని తెలిపారు. 8 నుండి 12 శాతం వరకు తేమ శాతం ఒక్కో శాతం పెరిగిన ధర కూడా ఒక శాతం తగ్గుతుందన్నారు.12 శాతం కంటే ఎక్కువ తేమ శాతం ఉన్న పత్తిని సిసిఐ వారు కొనుగోలు చేయరని తెలిపారు. రైతులందరు ఈ విషయాన్ని దృష్టి లో ఉంచుకొని, ఇంటి దగ్గరే పత్తిని ఆరబెట్టుకొని సరైన తేమ శాతం తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని పేర్కొన్నారు.ఈ సారి రైతుల సౌకర్యార్థం, పత్తి కొనుగోళ్లలో స్లాట్ బుకింగ్ విధానం ఉందని, పత్తి రైతులందరూ ఖచ్చితంగా, ముందస్తుగా కపాస్ కిసాన్ అప్ ద్వారా, జిన్నింగ్ మిల్లు ఎంపిక చేసుకొని స్లాట్ బుక్ చేసుకొని, ఆ బుకింగ్ చేసుకున్న తేదీ ప్రకారం, సరైన తేమ శాతం తో తీసుకువచ్చి, తమ పత్తి ని అమ్ముకొని, కనీస మద్దతు ధర రూ. 8,110 క్వింటాల్ కి పొందాలన్నారు. స్లాట్ బుక్ చేసుకునే విధానం వల్ల రైతులు జిన్నింగ్ మిల్లుల వద్ద రోజుల తరబడి వెయిట్ చూసే



అవసరం ఉండదని అన్నారు. స్లాట్ అందుబాటులో ఉన్నది చూసుకొని దాని ప్రకారం సరిగ్గా తేమ ఉంచుకొని, జిన్నింగ్ మిల్లు కు తీసుకువచ్చి ఎటువంటి ఇబ్బంది లేకుండా అమ్ముకోవాల్సిందిగాసూచించారు. కపాస్ కిసాన్ అప్ లో స్లాట్ బుకింగ్ నందు ఏమైనా సందేహాలున్నచో, మీ సమీప వ్యవసాయ మార్కెట్ కమిటీ నందు గానీ లేదా వ్యవసాయ విస్తరణ అధికారిని గాని సంప్రదించాలన్నారు. పత్తి కొనుగోలు కేంద్రాల్లో అన్ని జాగ్రత్త చర్యలు తప్పకుండ తీసుకోవాలన్నారు. కార్యక్రమం లో మార్కెటింగ్ అధికారి నరేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ శివరాజ్ యాదవ్, మార్కెట్ కమిటీ మెంబర్స్, సీసీఐ అధికారులు నర్సి రెడ్డి జీన్నింగ్ మిల్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.







## పిఏసిఏస్ ఆధ్వర్యంలో దాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు



వాజేడు అక్టోబర్24 మేజర్ న్యూస్ సూర్య:మండలంలోని ప్రాథమిక వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో శ్రీరాంనగర్, ప్రగళ్లపల్లి ,పేరూరు, వాజేడు ఘణపురం దాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పీ ఏ సి యెస్ అధ్యక్షుడు యగ్గడి అంజయ్య తహసీల్దార్ శ్రీనివాస్ ,డి సి సి బి మేనేజర్ పాశం నాగేందర్ సంఘం సభ్యులు జగన్నాథ రాజు మరియు సెంటర్ ఇంచార్జ్ అంగాల జ్యోతి ,రైతులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న డా.కాళీ ప్రసాద్



గీసుగొండ అక్టోబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య)మండలంలోని కోట గండి వద్దనున్న పిడిఆర్ గార్డెన్స్ లో దామర మండలం పసరగొండ గ్రామానికి చెందిన మేడిపల్లి పద్మ రాజన్న కుమారుడు ప్రణయ్ కుమార్ రేణుశ్రీ వివాహ వేడుకల్లో పరకాల నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే డా.పగడాల కాళీ ప్రసాద్ రావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి కానుక అందజేశారు.ఈ కార్యక్రమంలో గీసుగొండ మండల అధ్యక్షులు కొంగర రవికుమార్,జిల్లా కార్యవర్గ సభ్యులు అల్లం కేదరి,కిసాన్ మోర్చా మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు బూర్గుల యుగేందర్,కొంగర రంజిత్, అల్లం చిరంజీవి, పొన్నాల మహేందర్, పొన్నాల నిఖిల్,కొంగర, అన్వేష్, కొంగర సురేష్, పసరగొండ బీజేపీ నాయకులు కొట్టే రమేష్ ,మంద రమేష్,మంద దేవేందర్, మంద కట్టయ్య ,మేడిపల్లి కుమారస్వామి,ఐత రాజు ,కొట్టే రాజు, మేడిపల్లి శ్రీనివాస్, మేడిపల్లి కుమార్, మేడిపల్లి శ్రీకాంత్, మంద మనోజ్ కుమార్,చెక్క సతీశ్,కుమార్,మాడిశెట్టి శ్రీశైలం,నల్లెల శివకుమార్,పోతరాజు అఖిల్,మేడిపల్లి శివ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పౌష్టిక ఆహారాన్ని అందరికి అందేలా చూడాలి



చిట్యాల, అక్టోబర్ 24 మేజర్ న్యూస్: అంగన్ వాడి కేంద్రాలకు వచ్చే పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికారాన్ని అందరికి అందేలా చూడాలని ఐసిడిఎస్ సూపర్ వైజర్ జయప్రద అన్నారు. శుక్రవారం మండలంలోని కాల్వపల్లి అంగన్ వాడీ కేంద్రాలలో తల్లుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఐసిడిఎస్ సూపర్ వైజర్ జయప్రద పాల్గొని మాట్లాడారు. అంగన్ వాడీ కేంద్రాలలో నిర్వహించే తల్లుల సమావేశానికి అందరు పాల్గొనాలని అన్నారు. అంగన్ వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారం పిల్లలందరికీ అందేలా చూడాలన్నారు. పూర్వ ప్రాథమిక విద్య, సంపూర్ణ భోజనం, పిల్లల బరువు, ఎత్తులు, లోప పోషణ, బాల్య వివాహాలు, దత్తత, కిశోర బాలికల చదువు, వృత్తి విద్య కోర్సులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో స్కూల్ టీచర్ సృజన తిరుమల, విజయ, జ్యోతి, ఫర్జానా తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి శ్రీనివాస్ రెడ్డి ఆర్థిక సహాయం

రాయపర్తి, అక్టోబర్ 24(మేజర్ న్యూస్ సూర్య): మండలంలోని మైలారం గ్రామానికి చెందిన గబ్బేట దర్గయ్య భార్య గబ్బేట రేణ అనారోగ్యంతో హైదారాబాద్ లోని కూకట్ పల్లి పద్మజా హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా శుక్రవారం బాధిత కుటుంబాన్ని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఛైర్మెన్,బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా వైద్యుల తో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, ౘఐఖి డైరెక్టర్ గబ్బేట యాకయ్య,కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ నేషనల్ అవార్డుకు ఏవైఎస్ జిల్లా నాయకుడు కొంరయ్య ఎంపిక

### స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ ఆకుల రమేష్



టేకుమట్ల అక్టోబర్ 24 మేజర్ న్యూస్ సూర్య:జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల కేంద్రానికి చెందిన అంబేద్కర్ యువ జన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మారపెల్లి కొంరయ్య అంబేద్కర్ నేషనల్ అవార్డు కు ఎంపికైనట్లు స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఇండియా ఎన్జీవోస్ చైర్మన్ డాక్టర్ ఆకుల రమేష్ తెలిపారు. టేకుమట్ల మండల అంబేద్కర్ యువజన సంఘం లో మండల అధ్యక్షులుగా ప్రస్తుతం జిల్లా సహాయ కార్యదర్శి గా మారపెల్లి కొంరయ్య గత 25 సంవత్సరాలుగా భారత రాజ్యాంగ రచయిత ప్రపంచ మేధావి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను, ఆలోచనలు కొనసాగిస్తూ , భావజాలాన్ని ముందుకు తీసుకెళ్ళుచూ మహనీయుల కార్యక్రమాలను నిర్వహిస్తూ దళితులపై జరుగుతున్న దాడులు దౌర్జన్యాలు అవమానాలను మహిళలపై జరిగే హత్యలు, అత్యాచారాలపై ఖండిస్తూ వారికి అండగా నిలబడ్డారని అన్నారు వారు చేస్తున్న సేవలను గుర్తించి ఈ అవార్డు అందించడం జరిగిందని డాక్టర్ రమేష్ చెప్పారు. అంబేద్కర్ నేషనల్ అవార్డుకు ఎంపికైన మారపెల్లి కొంరయ్య కు నవంబర్ 5న సిటీ కల్చరల్ సెంటర్ ఆడిటోరియం ఆర్టిసి క్రాస్ రోడ్ ముషీరాబాద్ హైదరాబాద్ లో ఈ అవార్డు అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. కొంరయ్య మట్లాడుతూ నాకు ఈ అవార్డు ఎంపిక చేసిన వారికి సహకరించిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## అర్ధరాత్రి దొంగల బీభత్సం

### తాళం వేసిన ఇల్లు మరియు మరొక ఇంటి ముందు ద్విచక్ర వాహనం చోరీ

రఘునాథపల్లి అక్టోబర్ 24 మేజర్ న్యూస్ సూర్య:-రఘునాథపల్లి మండల కేంద్రంలో అర్ధరాత్రి దొంగలు బీభత్సం సృష్టించారు గురువారం బచ్చు మురళి, వేణు సోదరులు కుటుంబ సభ్యులతో కలిసి హైదరాబాదులోని బంధువుల ఇంటికి వెళ్లారు. ఇంటికి తాళం వేసి ఉండడం అదునుగా భావించి దొంగలు వారి ఇంటి తాళాలను మరియు బీరువా తాలాలను పగలగొట్టి 20 వేల రూపాయల నగదు మరియు వెండి నాణాలను అపహరించారు. గ్రామ పంచాయతీకి సమీపంలోని పాశం బన్నీ ఇంటిముందు పార్కింగ్ చేసిన కెటిఎమ్ మోటార్ వాహనం(టీఎస్ 07 ఎఫ్ఎం 0161)కూడా దొంగలించారు. నలుగురు యువకులు రెండు బైకుల మీద వచ్చి దొంగతనాలకు పాల్పడిన దృశ్యాలు సీసీ కెమెరాల్లో నమోదైనట్లు స్థానికులు చర్చించుకుంటున్నారు. దీనిపై ఎస్సై దూదిమెట్ల నరేష్ స్పందిస్తూ బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఎర్రబెల్లి పరామర్శ



రాయపర్తి,అక్టోబర్ 24(మేజర్ న్యూస్ సూర్య): మండలంలోని గణేష్ కుంట తండా గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మునావత్ మూన్య నాయక్ అనారోగ్యంతో మరణించగా వారి పార్థివా దేహానికి శుక్రవారం మాజీ మంత్రి,పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు నివాళ్ళు అర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతినీ తెలిపారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మునా వత్ నర్సింహ నాయక్,తదితరులు ఉన్నారు.

## బీసీ సదస్సుకు వెళ్లిన నాయకులు



చిట్యాల, అక్టోబర్ 24 మేజర్ న్యూస్: 42శాతం బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో హైదరాబాదులో నిర్వహించిన మహాధర్న కార్యక్రమానికి మండలం నుంచి పలువురు నాయకులు తరలి వెళ్లారు. మండల బీసీ, ఎస్సీ, ఎస్టీ, జేఏసీ ఆధ్వర్యంలో 42శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లును 9 వ షెడ్యూల్ లో చేర్చాలనే డిమాండ్ తో హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద జరుగుతున్న మహాధర్నా కార్యక్రమంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, జేఏసీ జిల్లా నాయకులు శీలపాక నాగరాజ్, మండల నాయకులు పుల్ల అశోక్, రత్న రమేష్, చిలుముల కృష్ణ, పర్లపల్లి వంశీ మరియు వంగ రాంబాబు గౌడ్ పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన ఎర్రబెల్లి



రాయపర్తి, అక్టోబర్ 24(మేజర్ న్యూస్ సూర్య): మండలంలోని జగన్నాథపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఆనంతుల కృష్ణ రెడ్డి కూతురు సిందూజ - రాకేష్ రెడ్డి వివాహం తొర్రూర్ రామ ఉపేందర్ గార్డెన్స్ లో జరుగగా వివాహ వేడుకలో శుక్రవారం మాజీ మంత్రి,పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జిను గు అనిమి రెడ్డి,మాజి జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పూస మధు,బద్ధం వేణుగోపాల్ రెడ్డి,పోగులకొండ వేణు,సంకినేని ఎల్లస్వామి,చందు సతీష్,జీవన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించాలి

### డిజిటల్ బోధనతో అవగాహన సులభం

### డీఈఓ - రంగయ్య నాయుడు

### డిజిటల్ విద్యపై ఉపాధ్యాయులకు శిక్షణ

వరంగల్ అక్టోబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య)విద్యార్థుల్లో సాంకేతిక పరిజ్ఞానంలో పరిపూర్ణులను చేసేందుకు పాఠశాల విద్యాశాఖ ఏ బుక్ ఆన్ డిజిటల్ లెర్నింగ్ అనే కొత్త పాఠ్యాంశానికి శ్రీకారం చుట్టినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు అన్నారు.ఇందులో భాగంగా 6 నుండి 9 తరగతి చదువుతున్న విద్యార్థులకు ఇది ప్రవేశపెట్టుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ పాఠ్యాంశాలను సమర్థవంతంగా బోధించేందుకు ఉపాధ్యాయుల సామర్థ్యాన్ని పెంచే లక్ష్యంతో స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీషు, సాంఘిక శాస్త్రం బోధించే ఉపాధ్యాయులకు శుక్రవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల కరీమాబాదులో శిక్షణ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉపాధ్యాయులు సాంకేతిక రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఆధునిక డిజిటల్ బోధనా పద్ధతుల పట్ల అవగాహన పెంచుకొని పిల్లల్లో





సాంకేతిక నైపుణ్యాలను అభివృద్ధి పరచాలని అన్నారు. ప్రభుత్వం అందిం చిన డిజిటల్ పుస్తకాలపై పిల్లలకు షెడ్యూల్ ప్రకారం అభ్యాసాలను ప్రాక్టీస్ చేపించి అవగాహన కల్పించాలని అన్నారు. అనంతరం మానిటరింగ్ అధికారి సుజన్ తేజ మాట్లాడుతూ డిజైన్ థింకింగ్,డిజిటల్ సిటిజెన్ షిప్ వంటి అంశాలపై అవగాహన పెంచుకొని సాంకేతిక అంశాలను వినియోగించే సందర్భంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో పిల్లలకు అవగాహన కల్పించాలని అదేవిధంగా ప్రతి ఉపాధ్యాయుడు, విద్యార్థులు కానకాడమీ ఫిజిక్స్ వాలా సాధనాలలో రిజిస్టర్ చేసుకొని పిల్లలు స్వతహాగా ప్రాక్టీస్ చేసేలాగా ప్రోత్సహించాలన్నారు. విద్యార్థులందరూ ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ తప్పనిసరిగా ఉపయోగించాలని అన్నారు.ఈ శిక్షణ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ లు గా పూల శ్రీనివాస్, అనుపమశ్రీనివాస్ ,వెంకన్న వ్యవహరించారు.

## పత్తి రైతులు దళారులకు విక్రయించొద్దు

### రైతులు ప్రభుత్వ నిబంధనలు పాటించాలి

### సరైన మద్దతు ధర పొందాలి

### భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



భూపాలపల్లి, సూర్య ప్రతినిధి అక్టోబర్, 24 మేజర్ న్యూస్:పత్తి రైతులు దళారులకు విక్రయించొద్దని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం భూపాలపల్లి మంజూరునగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పత్తి రైతు సూచనల ను తెలిపే గోడ పోస్టర్లను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రైతులకు పలు సూచనలు చేశారు. రాష్ట్రమంతా ఈ నెల చివరి వారంలో పత్తి కొనుగోలు ప్రారంభమవుతున్న దృష్ట్యా పత్తి రైతులు పత్తిని అమ్ముకోవడానికి సెంటర్లకు వెళ్లే ముందుగా కపాస్ కిసాన్ అప్లికేషన్ డౌన్ లోడ్ చేసుకుని, స్లాట్ బుక్ చేసుకొని పత్తిని ఇష్టమైన మిల్లుకు విక్రయించడానికి సౌలభ్యంగా ఉందన్నారు. ఆధార్ లింక్ తోనే డబ్బులు రైతు ఖాతాలో జమవుతాయని తెలిపారు. రైతులందరూ ముందుగానే ఆధార్ కార్డును కావలసిన బ్యాంకుకు లింకు చేసుకోవాలన్నారు. దళారుల వద్ద పత్తిని రైతులు ఎట్టి పరిస్థితిలో విక్రయించొద్దని తెలిపారు. పత్తికి మద్దతు ధర 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఒక్క క్వింటాల్ కు ధర రూ.8110 నిర్ణయించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సంవత్సరం సక్రమంగా పత్తి కొనుగోలు జరిగేలాగా సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి, భూపాలపల్లి మార్కెట్ కమిటీ సెక్రటరీ మహమ్మద్ లా షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# మేడారంలో రోడ్ల వెడల్పులో చెట్ల తొలగింపు

### మాస్టర్ ప్లాన్ తో గద్దెల నిర్మాణం

### ముమ్మరంగా కొనసాగుతున్న

### మేడారం అభివృద్ధి పనులు

తాడ్వాయి అక్టోబర్ 24మేజర్ న్యూస్ సూర్య : మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతరను పురస్కరించుకొని జాతర ఆవరణలో పరిసరాలలో అభివృద్ధి పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.ఇందులో భాగంగా భక్తులు అమ్మవార్ల గద్దెలను సులభంగా దర్శించుకునేందుకు వీలుగా అధికారులు, పూజారుల సూచనల మేరకు ఆదివాసి ఆచార సంప్రదాయాలతో గోవిందా రాజు ,పగిడిద్దరాజుల గద్దె ల నిర్మాణం కొనసాగుతోంది. జాతర సమయం





సమీపిస్తుండడంతో అధికారులు పనులను ముమ్మరంగా చేపడుతున్నారు. గద్దెల నిర్మాణ పనుల తోపాటు గోవిందరావుపేట మండలం పసర మీదుగా నార్లాపూర్ నుంచి మేడారానికి రోడ్డు మరమ్మత్తులు జంపన్న వాగు స్తూపం నుంచి రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్లను ఆర్ అండ్ బి శాఖ అధికారులు తొలగిస్తున్నారు. ప్రస్తుతం అమ్మవార్ల గద్దెల నుంచి జంపన్న వాగు వరకు చల్లటి నీడనిచ్చే చెట్లను సంబంధిత శాఖ అధికారులు తొలగిస్తూ క్లియర్ చేస్తున్నారు.దీంతోపాటు అంతర్గత లింకు రోడ్లు ఊరటం నుండి కాల్వపల్లి వరకు మేడారం లో వనం రోడ్డు ఊరట్టం నుంచి కొండాయి రోడ్డు పనులు కొనసాగుతున్నాయి.వివిధ శాఖల అధికారులు చేపట్టబోయే అభివృద్ధి పనులు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తూన్నారు. ఏది ఏమైనప్పటికీ సకాలంలో అభివృద్ధి పనులు పూర్తి చేసేందుకు అధికారులు ముమ్మరం చేస్తున్నారు.





# ములుగు పోలీస్ ఆధ్వర్యంలో ములుగు పట్టణంలో భారీ క్యాండిల్ ర్యాలీ



## క్యాండిల్ ర్యాలీని ప్రారంభించిన డి.ఎస్.పి, ఎన్.రవీందర్

ములుగు క్రైమ్,అక్టోబర్ 24: (మేజర్ న్యూస్ సూర్య ) ములుగు జిల్లా కేంద్రంలో పోలీస్ అమరవీరుల స్మారక వారోత్సవాల సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్.పి ఐపీఎస్ ఆదేశాల మేరకు, జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది, ములుగు ప్రజలు, యువత సమన్వయంతో ఘనంగా క్యాండిల్ ర్యాలీ నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి డీఎస్పీ రవీందర్ ముఖ్య అతిథిగా హాజరై క్యాండిల్ ర్యాలీని ప్రారంభించారు.ఈ ర్యాలీ ములుగు పట్టణం లోని పాత పోలీస్ స్టేషన్ నుండి ప్రారంభమై ప్రభుత్వ ఆస్పత్రి చౌరస్తా వరకు వెళ్ళి తిరిగి పాత పోలీస్ స్టేషన్ వరకు కొనసాగినది . ప్రతి ఒక్క పోలీసు సిబ్బంది చేతిలో క్యాండిల్ పట్టుకొని అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. పోలీస్ అమరవీరులకు జోహార్లు జోహార్లు అంటూ అమర వీరులను స్మరించుకుంటూ నినాదాలు చేస్తూ క్యాండిల్ ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా డి.ఎస్.పి రవీందర్ మాట్లాడుతూ, ప్రస్తుత తెలంగాణ ప్రశాంత వాతావరణం, శాంతి భద్రతలు అన్నియు ఒకప్పటి పోలీసు అమరవీరుల త్యాగ ఫలితమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు సిఐ సురేష్, ఆర్ఐ లు స్వామి, సంతోష్ తిరుపతి, ములుగు ఎస్హెచ్ఓ వెంకటేశ్వరరావు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, పెద్ద సంఖ్యలో పోలీసు సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.






## ఘనంగా మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి జన్మదిన వేడుకలు

స్టేషన్ ఘనపూర్,అక్టోబర్24,మేజర్ న్యూస్ (సూర్య): స్టేషన్ ఘనపూర్ మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి జన్మదినం సందర్భంగా మండలంలోని తాటికొండ గ్రామంలో శుక్రవారం సర్దార్ సర్వాయి పాపన్న ఆటో యూనియన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సుధీర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం గ్రామంలోని ప్రభుత్వ ప్రైమరీ, హైస్కూలులోని విద్యార్థులకు బిస్కెట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## గడ్డిమందు త్రాగిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి




స్టేషన్ ఘనపూర్, అక్టోబర్ 24,మేజర్ న్యూస్ (సూర్య): ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక గడ్డిమందు త్రాగి ఆత్మహత్య యత్నం చేసుకున్న వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన స్టేషన్ ఘనపూర్ మండలం మీదికొండ గ్రామ పరిధిలోని వడ్డేగూడెంలో శుక్రవారం వెలుగులోకి వచ్చింది.పోలీసులు మృతుని బంధువుల కథనం ప్రకారం వడ్డేగూడెంకు చెందిన అలకుంట్ల కనక రాజు(30)అనే వ్యక్తి తాగుడుకు బానిసై పని సరిగా చేయక ఇంట్లో డబ్బులు ఇవ్వకపోవడంతో అతని భార్య అలాగే కుటుంబ సభ్యులు కనకరాజును పలుమార్లు మందలించారు.అయిన అతనిలో ఎటువంటి మార్పు రాలేదు.ఇంట్లో ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక సదరు వ్యక్తి గురువారం సాయంత్రం తన ఇంటి వద్ద గడ్డి మందు త్రాగి ఆత్మహత్య యత్నం చేశాడు. విషయం తెలుసుకున్న బంధువులు అతనిని వెంటనే 108 లో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించడం జరిగిందని తెలిపారు.చికిత్స పొందుతూ అతను శుక్రవారం ఉదయం 9.45 గంటలకు మృతి చెందాడు.మృతుని బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు శవ పంచనామా జరిపి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వేణు తెలిపారు.మృతునికి భార్య మౌనిక 18 నెలల కుమారుడు ఉన్నాడు.

# కొత్త గుంపు తిప్పాపురంలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం



వెంకటాపురం నూగూరు అక్టోబర్ 24 సూర్య మేజర్ న్యూస్: ములుగు జిల్లా వెంకటాపురం మండలంమాతా శిశు సంరక్షణ వైద్య అధికారి భాస్కర్ ఆధ్వర్యంలో తిప్పాపురం సబ్ సెంటర్ గ్రామంలో శుక్రవారం కొత్త గుంపు తిప్పాపురంలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం వైద్య శిబిరం అంగన్వాడి సెంటర్ పిల్లలకువైద్య పరీక్షలు చేయటం జరిగింది కొత్త గుంపు గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించి గర్భవతి. బాలింతలను పరీక్షించడం జరిగింది కంటి పోరా సమస్యలు ఉంటే ఉచిత వైద్య శిబిరం జరుగుతుందనిగ్రామస్తులకు తెలియపరచడం జరిగిందికార్యక్రమం లో హెచ్ ఇ ఓ కోటిరెడ్డి హెల్త్ అసిస్టెంట్స్ మోహన్ కృష్ణ. రాజేష్ ఆశ కార్యకర్తలు శిరీష. సమ్మక్క. రామక్క గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.







# కాళేశ్వరం పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్

### పాఠశాల విద్యార్థులకు పోలీస్ విధులపై అవగాహన మత్తు పదార్థాలపై అవగాహన ర్యాలీ

### కాళేశ్వరం ఎస్ఐ జి. తమాషా రెడ్డి

కాళేశ్వరం అక్టోబర్ 24 మేజర్ న్యూస్ సూర్య:జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం పోలీస్ స్టేషన్ లో పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు.కాళేశ్వరంలో పోలీసులు ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులతో కలిసి మత్తు పదార్థాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం పోలీసు స్టేషన్ లో ఓపెన్





హౌస్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా కాళేశ్వరం ఎస్సై జి.తమాషా రెడ్డి పోలీస్ సిబ్బంది పాఠశాల విద్యార్థులతో పోలీస్ స్టేషన్లో నమోదయ్యే వివిధ రకాల కేసులు, రోజువారి విధులు, పోలీస్ స్టేషన్లో అమలు అయ్యే ఫంక్షన్ వర్టికల్స్, పిటిషన్ మేనేజ్మెంట్, ఎఫ్ఐఆర్ రిజిస్ట్రేషన్, డయల్ 100,డ్రగ్స్ నిర్మూలన,సైబర్ క్రైమ్,పోలీస్ స్టేషన్ లో ఉన్న పలు రికార్డులు, సైబర్ మోసాలబారినపడితే వెంటనే 1930, డయల్ 100కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని విద్యార్థులకు అవగాహన నిర్వహించారు. పోలీస్ శాఖ కార్యకలాపాలు, నేరాల నివారణ, ప్రజల రక్షణలో పోలీసుల పాత్ర పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది అధ్యాపకులు పాల్గొన్నారు.




## పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమం

### విద్యార్థులకు రేగొండ ఎస్ఐ రాజేష్ అవగాహన

రేగొండ, అక్టోబర్ 24, మేజర్ న్యూస్ (సూర్య): రేగొండ పోలీస్ స్టేషన్లో శుక్రవారం ఓపెన్ హౌస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు పోలీస్ శాఖ విధులు, ప్రజలకు అందించే సేవలు, చట్టపరమైన బాధ్యతలు, ట్రాఫిక్ నియమాలు, మహిళా భద్రత, సైబర్ నేరాలపై జాగ్రత్తలు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజేష్ మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి సమాజంలో బాధ్యతాయుత పౌరుడిగా ఎదగాలని, పెద్ద పెద్ద కలలు కని వాటిని సాధించేందుకు క్రమశిక్షణతో కృషి చేయాలని సూచించారు. ఎప్పుడైనా సలహా లేదా సహాయం అవసరమైతే పోలీస్ శాఖ ఎల్లప్పుడూ మీతో ఉంటుందని విద్యార్థులకు భరోసా ఇచ్చారు. పోలీస్ స్టేషన్లోని వివిధ విభాగాలను విద్యార్థులకు చూపించి, ఎఫ్ఐఆర్ నమోదు విధానం, విచారణ ప్రక్రియ, పోలీస్ కమ్యూనికేషన్ వ్యవస్థ, పహారా టీమ్స్ పనితీరు వంటి విషయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# మావోయిస్ట్ పార్టీ నేడు భారత్ బంద్‌కు పిలుపు

### సరిహద్దుల్లో ముమ్మర భద్రత

వెంకటాపురం నూగూరు అక్టోబర్ 24 సూర్య మేజర్ న్యూస్: కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'ఆపరేషన్ కగార్'ను నిరసిస్తూ మావోయిస్ట్ పార్టీ శుక్రవారం భారత్ బంద్కు పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో తెలంగాణ-ఛత్తీస్గఢ్ సరిహద్దు ప్రాంతా లతో పాటు ఏజెన్సీలో భద్రతా బలగాలు పూర్తి స్థాయిలో అప్రమత్తమయ్యాయి. మావోయిస్ట్ పార్టీ కేంద్ర అధికార ప్రతినిధి అభయ్ పేరుతో విడుదలైన లేఖలో ఈ బంద్కు పిలుపునిచ్చారు. మావోయిస్టుల ఏరివేత లక్ష్యంగా కేంద్రం అమలు చేస్తున్న 'ఆపరేషన్ కగార్'ను తక్షణమే నిలిపివేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.సరిహద్దుల్లో హైఅలర్ట్ బంద్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నివారించడానికి తెలంగాణ, ఆంధ్ర, ఛత్తీస్గఢ్ సరిహద్దు ప్రాంతాలలో హైఅలర్ట్ ప్రకటించారు. పోలీసులు, భద్రతా బలగాలు పెద్ద ఎత్తున మోహరించి, కూంబింగ్ చర్యలను ముమ్మరం చేశారు. ఏజెన్సీలోని ఏటూర్ నగర్, వాజేడు, వెంకటాపురం, మంగపేట మండలాల్లో పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ప్రతీకార దాడుల భయం ఇటీవల లొంగిపోయిన మావోయిస్టు అగ్రనేతలైన మల్లోజుల, తక్కెళ్లపల్లిపై ప్రతీకారంతో మావోయిస్టులు మెరుపు దాడులకు పాల్పడే అవకాశం ఉందని నిఘా వర్గాలు హెచ్చరించాయి. దీంతో, కల్వర్టులు, సెల్ టవర్లు వంటి కీలక ప్రదేశాలలో విధ్వంసాలను అడ్డుకోవడానికి బాంబు స్క్వాడ్లతో తనిఖీలు చేపట్టారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తూ, అనుమానాస్పద వ్యక్తులను ప్రశ్నిస్తున్నారు.బంద్ కారణంగా సాధారణ ప్రజలు, రవాణా వ్యవస్థపై ప్రభావం పడింది. ఛత్తీస్గఢ్ నుంచి రాష్ట్రంలోకి వచ్చే వాహనాలను పోలీసులు క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే అనుమతిస్తున్నారు.



ఆర్టీసీ బస్సులు ఏజెన్సీ గ్రామాలకు నైట్ సర్వీసులను నిలిపివేశాయి. అంతేకాక, ఏజెన్సీ ప్రాంతంలోని ప్రజా ప్రతినిధులను కూడా పోలీసులు సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని ఆదేశించారు. ప్రతిపక్షాల మద్దతు లేకపోవడం వల్ల బంద్ వాతావరణం కనిపించట్లేదు. స్కూళ్లు, కాలేజీలు, షాపులు యథాతథంగా తెరిచే ఉన్నాయని, ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని అధికారులు భరోసా ఇస్తున్నారు.





# దంతాలపల్లి పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్

- పోలీసుల కార్యకలాపాలపై విద్యార్థులకు అవగాహన
- ఎస్సై పిల్లల రాజు





**దంతాలపల్లి,అక్టోబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య):** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం దంతాలపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్సై పిల్లల రాజు ఆధ్వర్యంలో విద్యార్థులకు ఓపెన్ హౌస్ నిర్వహించారు. మండలంలోని పలు పాఠశాలల విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ ఓపెన్ హౌస్ ద్వారా విద్యార్థులకు పోలీసు వ్యవస్థ పనితీరు,విధి నిర్వహణలో ఉపయోగించే వివిధ రకాల పరికరాలు,ఆయుధాల గురించి పోలీసులు అవగాహన కల్పించారు. ముఖ్యంగా అన్ని రకాల తుపాకులు, అల్లర్ల నియంత్రణలో ఉపయోగించే గన్స్ గురించి వివరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల త్యాగాలను వివరిస్తూ వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.. అలాగే సమాజంలో జరుగుతున్న నేరాల పట్ల, సైబర్ నేరాలు, మహిళ, బాలికల పైన జరుగుతున్న అఘాయిత్యాల పైన , ప్రజలు పూర్తి అవగాహన కలిగి ఉండాలని,1930,100 కాల్ వినియోగం, పోలీసు సేవలను , స్టేషన్లలో ఫిర్యాదులు, ఎఫ్ఐఆర్ రికార్డ్స్, పోలీసు డ్యూటీలు, ఆయుధాలు మొదలగు వాటి పనితీరు గురించి వివరించారు. పిల్లలు చదువుల పట్ల ఆసక్తి పెంచుకోవాలని,తల్లిదండ్రులు,గురువులు చెప్పిన విదంగా నడుచుకొని మంచి భవిష్యత్తును పొందాలని,చెడు వ్యసనాలకు లోను కావద్దని సూచించారు.కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, జెన్నయ్య,ఆకుల గణేష్,శ్రీనివాస్ రెడ్డి, లోకేష్, సురేష్ సాయి కృష్ణ ల,యాకయ్య, స్వాతి, పూజిత, స్వప్న,ప్రియాంక,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



# గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

– పశువైద్యాధికారి డాక్టర్ వినోద్



దంతాలపల్లి,అక్టోబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య): రైతులు పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేయించాలని పశు వైద్యాధికారి డాక్టర్ వినోద్ కోరారు. శుక్రవారం మండలంలోని రామానుజపురం గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పశువులకి ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.గ్రామంలో 200 పశువులకు గాలికుంటు టీకాలు వేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది. మధుకుమార్, రాజేందర్, గోపాల మిత్ర వెంకన్న,శోభ,రైతులు పాల్గొన్నారు

# రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

కొడకండ్ల మార్కెట్ వైస్ చైర్మన్ ఈ రెంటి సాయికృష్ణ



కొడకండ్ల అక్టోబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య) : కొడకండ్ల మండలంలోని ఏడునూతల గ్రామం లో ఏర్పాటుచేసిన ఐకెపి సెంటర్ల ధాన్యం కొనుగోలు కేంద్రాలను మార్కెట్ వైస్ చైర్మన్ ప్రారంభించారు. అనంతరం వైస్ చైర్మన్ మాట్లాడుతూ.సన్నరకం వడ్లకు క్వింటాకు 500 రూపాయల బోనస్ ఇస్తున్నామని, రైతులకు ఏ ఇబ్బంది ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని కోరారు.రైతులు కొనుగోలు కేంద్రానికి నాణ్యమైన ధాన్యం తీసుకురావాలని సూచించారు. కొడకండ్ల మార్కెట్ పరిధిలోని, ప్రతి రైతుకు అందుబాటులో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులకు అవసరమైన,గన్ని బస్తాలు, తాగునీటి సౌకర్యం, ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, ఎలాంటి అవకతవకలు జరుగకుండా చూసుకోవాలనీ ఐకెపి సెంటర్ నిర్వాహకులకు సూచించారు.గత ప్రభుత్వం మాటలకే పరిమితం అయ్యింది. మన ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందన్నారు, వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతులకు మౌలిక వసతులతోపాటు మార్కెట్ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి నూనె ముంతల సోమనర్సయ్య, కీసర సునీల్ రెడ్డి , మండల ప్రధాన కార్యదర్శి మూరారీ శెట్టి అంజయ్య, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఖలీమ్, కొడకండ్ల మాజీ సర్పంచ్ పసునూరి మధుసూదన్ కొడకండ్ల టౌన్ అధ్యక్షులు మసురం రవీందర్ ఏ ఎం సి డైరెక్టర్లు ,వలభోజు రమేష్ ,బత్తుల వెంకన్న నామాల ఈదయ్య,బానోత్ యాకుబ్, గ్రామ పార్టీ అధ్యక్షులు వెలికట్టే వెంకన్నసోమారపు శ్రీకాంత్, యెన్నంశ్రీనివాస్,ఉప్పలయ్య,పనస శ్రీనివాస్, అందేమల్లేష్, అందే ఎల్లయ్య,నూతనగంటీ నాగరాజు, రాములు నాయక్ యూత్ నాయకులు, వెంకన్న సోషల్ మీడియా కోఆర్డినేటర్లు మహిళా నాయకులుఉమా,రైతులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం





లింగాలఘణపురం అక్టోబర్ 24 మేజర్ న్యూస్ సూర్య : లింగాలఘణపురం మండల కేంద్రంలో శాసనసభ్యులు కడియం శ్రీహరి ఆదేశానుసారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, జనగామ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ కొల్లూరి నర్సింహులు (శివకుమార్) మండల తహసిల్దార్ రవీందర్ తో కలిసి మండలంలోని పటేల్ గూడెం గ్రామంలో ఐకేపి ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి కొల్లూరి నరసింహులు శివ కుమార్ మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాలకు వరి ధాన్యం ను తాలు తేమ లేకుండా తీసుకువచ్చి ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధర పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారి రఘురామకృష్ణ,ఏపిఎం నాగేశ్వరరావు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ కిషోర్, ఇతర అధికారులు, మండల నాయకులు, గ్రామశాఖ అధ్యక్షుడు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు,అనుబంధ సంఘాల అధ్యక్షులు, మహిళా సంఘం నాయకురాలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ పోటీలకు శ్రీ చైతన్య విద్యార్థులు



మహబూబాబాద్, మేజర్ న్యూస్ సూర్య,అక్టోబర్ 24. శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ పోటీలకు ఎంపికయ్యారనీ పాఠశాల ప్రిన్సిపాల్ మదార్ శుక్రవారం తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయిలో ములుగులో జరిగిన అండర్ 17 బాలురు విభాగంలో కరాటే నందు షేక్ హసనైన్ నవంబర్ నెలలో గచ్చిబౌలిలో జరిగే రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ పోటీలకు ఎంపికయ్యాడు. అండర్ 14 బాలికల విభాగంలో ఎ. మనశ్రీ నిజామాబాద్ లో జరిగిన తైక్వాండో రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచింది. అలాగే మహబూబాబాద్ మండల స్థాయిలో జరిగిన కబడ్డీ అండర్ 14 బాలికల విభాగంలో ద్వితీయ బహుమతిని గెలుచుకున్నారు. ఈ పోటీల్లో ప్రణీత శ్రీ, కార్తీక రెడ్డి, ఆశ్రిత, వర్షిత్ మౌర్య, విశాల్, రుష్మిత ఖో ఖో, కబడ్డీ క్రీడల్లో ప్రతిభ కనబరిచి జోనల్ స్థాయికి ఎంపికయ్యారని పాఠశాల ప్రిన్సిపాల్ మదార్ అన్నారు. విద్యార్థులను పాఠశాల సిబ్బందిని శ్రీ చైతన్య విద్యా సంస్థల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం చేతన్ లు ప్రత్యేకంగా అభినందించారు. అకాడమిక్ కోఆర్డినేటర్ జయరాజు, జోనల్ కోఆర్డినేటర్ కృష్ణారావు, ప్రైమరీ- ప్రీ ప్రైమరీ జోనల్ కోఆర్డినేటర్లు పార్వతి, గౌతమి విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఈటి యాకయ్య, డీన్ నరేష్, సిబ్యాచ్ ఇన్చార్జ్ మల్లేశం, ఏవో సుధాకర్, జోనల్ పిఈటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## పార్టీ మారనున్న పలువురు నాయకులు

బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య అక్టోబర్ 24: మండలంలో కాంగ్రెస్ పార్టీలో వర్గ పోరు తారస్థాయికి చేరి ఒకరినొకరు విమర్శించుకుంటూ, సోషల్ మీడియా వేదికగా వివాదాలు తారాస్థాయికి చేరడం వరకు వెళ్ళింది. ఈ మధ్య కాలంలో కాంగ్రెస్ నాయకులు ఒకరినొకరిపై భౌతిక దాడులు చేసుకోవడం, పోలీస్ స్టేషన్ లో కేసుల వరకు వెళ్లడంతో మనస్థాపం చెందిన కొంతమంది కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్, బీజేపీ పార్టీలలో చేరేందుకు తమ ప్రయత్నాలను కొనసాగిస్తున్నట్లు సమాచారం. కాంగ్రెస్ పార్టీలో చెలరేగిన అంతర్గత కలహాలను సర్దిచెప్పే విధంగా ఎవరు ప్రయత్నించకపోవడంతో పార్టీకి తీవ్ర నష్టం జరిగే అవకాశం ఉందని పలువురు చర్చించుకుంటున్నారు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే రాబోయే రోజుల్లో మండలంలో కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తు ప్రమాదంలో పడడం ఖాయమని పార్టీ వీడే నాయకుల వాదన. సొంత పార్టీలో అవమానాలు, ఇబ్బందులు ఎదుర్కోలేక పార్టీ నుండి తప్పుకొని ఇతర పార్టీల వైపు చేరేందుకు తమ ప్రయత్నాలను కొనసాగించేందుకు ముమ్మర ప్రయత్నాల చేస్తున్నట్లు సమాచారం.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



కొడకండ్ల, అక్టోబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య) : జనగాం జిల్లా, కొడకండ్ల మండలం రంగాపురం గ్రామానికి చెందిన చిలువేరు కొమురమ్మ, పడుంగా వీరస్వామి, ఇటీవల ఆస్పటల్ లో వివిధ సమస్యతో చికిత్స పొందగా వారి కుటుంబ సభ్యులకు, హాస్పిటల్ బిల్లు కోసం, గౌరవ మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావుసహకారంతో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి తో , సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకోవడం జరిగింది, వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు రావడం జరిగింది. శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి చెక్కలు పంపిణి చేసిన మాజీ సర్పంచ్ సైదులు. పార్టీ అధ్యక్షులు మద్దెల బిక్షపతి. దుబ్బాక భాస్కర్ రెడ్డి. ముఖ్య నాయకులు తో కలిసి అందించడం జరిగింది ఈ కార్యక్రమంలొ బి ఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మొగిలి ఈశ్వర్. డా విజయ్ కుమార్. వల్లపు అనిల్. నన్నే బోయిన సోమన్న. గాజుల ప్రవీణ్. సోమరాపు మలేష్. చిలువేరు అశోక్. గొడుగు మురళి. వల్లపు రవి. రాపోలు సోమన్న. దొంగరి సమయ్య. దొంగరి వీరన్న. వల్లూరి సోమశేఖర్. ఏల్లెష్, మొగిలి సోమన్న. కన్న బోయిన రామచంద్రు. గొడుగు ఆంజనేయులు. చిలువేరు మహేష్. యాకన్నా. పాల్గొన్నారు.

## నీట్ లో ఎంబిబిఎస్ సీటు సాధించిన అక్షయ్ కుమార్

### - నిరుపేద విద్యార్థి అక్షయ్‌కి ఆర్థిక సహాయం అందించి నమాస్ సంస్థ



నెల్లికుదురు అక్టోబర్ 24 మేజర్ న్యూస్(సూర్య) ఇటీవలవిడుదలైన నీట్ పరీక్ష ఫలితాలలోమండలం లోని బ్రాహ్మణ కొత్త పెల్లి గ్రామానికి చెందిన జెల్ల అనిల్ కుమార్ శిరీష దంపతుల కుమారుడు అక్షయ్ కుమార్ భద్రాద్రి కొత్తగూడెం మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీట్ కైవసం చేసుకున్నాడు. శుక్రవారం మహా ఆది సేవాసమితిసభ్యులు అలువాలవిజయ్ కుమార్, సీనపెల్లి విజయ్ కుమార్చేతుల మీదుగా 20,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అక్షయ్ కుమార్ తల్లిదండ్రులకు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అక్షయ్ నిరుపేద కుటుంబానికి చెందినవాడు కావడంతో పైచదువుల కోసంఆర్థికంగా సహాయంచేయాలనిమాస్ సభ్యులను సంప్రదించడంతో పూర్తిస్థాయిలో విచారించి మహాఆది సేవా సమితి సంస్థ సభ్యులు కళాశాల హాస్టల్ ఫీజు కోసం 20వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారని అన్నారు. మాస్ సంస్థకుసభ్యులకు అక్షయ్ కుమార్ అతని తల్లిదండ్రులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు ఏఈఓ మంగళంపల్లి భరత్ చంద్ర, సామాజిక కార్యకర్త రాయిశెట్టి యాకేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బిజేపి జిల్లా అధ్యక్షుడుని పరామర్శించిన జాతీయ ఎస్‌టి కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్




కేసముద్రం, అక్టోబర్ 24 : కేసముద్రం స్టేషన్ కు చెందిన బిజేపి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షడు వల్లభు వెంకటేశ్వర్లు మాతృమూర్తి వల్లభు లక్ష్మీ ఇటీవల మృతి చెందగా విషయం తెలుసుకున్న జాతీయ ఎస్ టి కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్ శుక్రవారం వల్లభు వెంకటేశ్వర్లు స్వగృహానికి విచ్చేసి లక్ష్మీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. ఈ కార్య క్రమంలో బిజెపి కేసముద్రం మండల అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్ , జిల్లా ఉపాధ్యక్షులు పొదిల నరసింహారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బోగోజు నాగేశ్వర చారి, జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్ గౌడ్, సింగంశెట్టి మధుకర్, నాగనబోయిన చంద్రకళ, సీనియర్ నాయకులు మల్యాల రాములు, నూనావత్ గణేష్, జాటోత్ నరేష్, జాతోత్ రమేష్ తో పాటు వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ముజ్జు షేక్



కేసముద్రం, అక్టోబర్ 24 : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని సీఎం నివాసంలో శుక్రవారం కేసముద్రం యూత్ కాంగ్రెస్ నాయకుడు ముజ్జు షేక్ మర్యాదపూర్వకంగా కలిశారు. కేసముద్రం మండల పరిస్థితులపై, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిపై వివరించినట్లు ఈ సందర్భంగా ముజ్జు తెలిపారు.

## మానుకోట జిల్లా అధ్యక్షుడిని పరామర్శించిన పాలకుర్తి భాజపా నాయకులు




కొడకండ్ల, అక్టోబర్ 24మేజర్ న్యూస్ (సూర్య) : భారతీయ జనతా పార్టీ మానుకోట జిల్లా అధ్యక్షుడు వల్లబువెంకన్న తల్లి పల్లబు లక్ష్మి ఇటీవలే పరమపదించడం వల్ల వారి స్వగ్రామమైన కేసముద్రం లో పాలకుర్తి నియోజకవర్గానికి చెందిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాజాప సీనియర్ నాయకులు దొంగరి మహేందర్ , సెన్సార్ బోర్డు మెంబర్ సుంకరనేని కోటేశ్వర్, బచ్చు సురేష్, కమ్మగాని శ్రీకాంత్, బొమ్మనబోయిన సుధాకర్ ,మారం రవికుమార్ పాల్గొన్నారు.

# రైతులు రైతులా..? ఐటీ ఉద్యోగులా..?

**- మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**

**- గతంలో ఎన్నడు లేనటువంటి కఠినమైన నిబంధనలతో సిసిఐ పత్తి కొనుగోలు ప్రక్రియ**

**- రైతులు కష్టపడి పండించిన పంటలకు మద్దతు ధర రాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిబంధనల పేరుతో కుట్ర చేస్తున్నవి**



నర్సంపేట అక్టోబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ జిల్లా నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ కపాస్ యాప్ డౌన్లోడ్ చేసుకొని పట్ట పుస్తకం కలిగిన రైతులు మాత్రమే పత్తిని అమ్ముకోవాలని అది కూడా కేవలం మూడుసార్లు మాత్రమే అవకాశం ఇస్తాము అని,అది ఉపయోగించుకొని రైతును బ్లాక్ లిస్టులో పెడతామని చెప్పడం బాధాకరమని డౌన్లోడ్ చేసుకున్న ఆప్ లకు ఫోన్ నెంబరు కనెక్ట్ చేయడం,వచ్చిన ఓటీపీ నెంబర్ తో పంట విస్తీర్ణం వివరాలు తెలియజేయడం,ఈ ప్రక్రియ పూర్తి చేయడానికి రైతులేమైనా ఐటీ ఉద్యోగులా అని ప్రశ్నించాడు.కౌలు రైతుల గుర్తింపు ప్రక్రియ చేపట్టకుండానే వ్యవసాయ అధికారుల ద్వారా సర్టిఫికెట్ తీసుకోవాలని చెప్పడం రైతులను వ్యవసాయ అధికారుల చుట్టూ తిప్పడమే అని 70 శాతం రైతులు తమ పండించిన పత్తిని ఇప్పటికే ప్రైవేటు మార్కెట్లో అమ్ముకోవడం జరిగిందని సీసీఐ పత్తికొనుగోలు కేంద్రాలను ఇప్పటివరకు గుర్తించలేదు రైతులకు ఈ యాప్ పట్ల అవగాహన కల్పించకుండానే కొనుగోలు ప్రక్రియ చేస్తామంటూ రైతులను ఆందోళనకు గురి చేస్తున్నాయని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకుండానే నిబంధనల పేరుతో రైతును సీసీఐ కేంద్రాలకు రాకుండా బయటపెడుతున్నవి నిబంధనల పేరుతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒక్కటై రైతులకు పత్తికి మద్దతు ధర రాకుండా కుట్ర చేస్తున్నవి కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నల్ల చట్టాలలో భాగ%శీ%గానే సీసీఐ కపాస్ కిసాన్ యాప్ కపాస్ యాప్ ను తీసుకువచ్చి పత్తి రైతుల నెత్తిన పిడుగు వేసినట్టు ఉంది గతంలో సిసిఐ పత్తికొనుగోలులో రైతుల పేరుతో కాకుండా టెంపరరీ రిజిస్ట్రేషన్ ల పేరుతో భారీ కుంభకోణం జరిగింది రైతుల పేరుతో దళారులు, దోపిడిదారులు, ప్రైవేటు వ్యక్తులు సీసీఐకి పత్తి అమ్మకాలు జరిపి పెద్ద ఎత్తున కుంభకోణానికి పాల్పడుతున్నారు.137 పత్తి కొనుగోలు కేంద్రాలలో భారీ కుంభకోణం చేసిన ప్రభుత్వం దళారులకు దోపిడి దారులకు అడ్డాగా సిసిఐ కేంద్రాలను తయారు చేసింది.సిసిఐ పత్తి కొనుగోలులో 3000 కోట్ల కుంభకోణంలో ప్రభుత్వ పెద్దలకు వాటాలు ఉన్నాయి.పత్తి కొనుగోలులో జరిగిన అవినీతి కుంభకోణం పైన ఎలాంటి దర్యాప్తు చేయకుండా కేవలం కిందిస్థాయి ఉద్యోగులు 134 మంది పంచాయితీ కార్యదర్శులను సస్పెండ్ చేసి ప్రభుత్వం చేతులు దులుపుకుంది. అధిక వర్షాలతో,యూరియా, కొరతతో పత్తి దిగుబడి తగ్గింది వచ్చిన కొద్దిపాటి దిగుబడిని నిబంధనల పేరుతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పత్తి రైతును అరిగోస పెడుతున్నారు.యూరియా కొరత, అధిక వర్షాలతో 50 శాతం పంట దిగుబడి తగ్గింది.రైతులను ఆదుకోవాల్సిన ప్రభుత్వాలు పంట నష్టపరిహారం చెల్లించకుండా నిబంధనల పేరుతో రైతును కష్టపడుతున్నవి.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా నిబంధనలను సవరించి పత్తి రైతులకు సులువుగా సిసిఐకి పత్తి నీ అమ్ముకునే విధంగా ప్రభుత్వం దోహదపడాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అని సుదర్శన్ రెడ్డి అన్నారు.

## అత్యంత ప్రమాదకరంగా ఉన్న చెట్టు





కొడకండ్ల అక్టోబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య) : రోడ్డుకు ఇరువైపులా నాటినటువంటి మొక్కలలో కొన్ని చనిపోయి ప్రమాదకర స్థాయికి చేరుకున్నాయి. వివరాలలోకి వెళితే కొడకండ్ల మండల లోని పడగుట్ట తండా సమీపంలో ఏపుగా పెరిగినటువంటి చెట్టు ఎండిపోయి ప్రమాదకరంగా ఉంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్నటువంటి వర్షాల కారణంగా నిత్యం ప్రజలు రోడ్డుపై తిరుగుతూ భయభ్రాంతులకు గురి అవుతున్నారు.ఎప్పుడు ఈ చెట్టు ఎవరి మీద కూలుతుందో అనే సందేహంతో బిక్కుబిక్కుమంటూ రోడ్డుపై తిరుగుతూ ఉన్నారు. ప్రజలు నిత్యం జనగామ జిల్లా కేంద్రానికి నిత్యం ఏదో ఒక పని మీద వెళుతూ ఉంటారు, కనుక ఈ యొక్క చెట్టును తొలగించి, ప్రమాదాలను నివారించవలసిందిగా స్థానిక బిఆర్ఎస్ ఎస్టి సెల్ మండల అధ్యక్షుడు భూక్య మంగ్య నాయక్ ఆరోపించారు.

## కస్తూర్బా బాలికల విద్యాలయాన్ని సందర్శించిన జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు



కేసముద్రం అక్టోబర్ 24: జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ శుక్రవారం మున్సిపల్ కేంద్రంలోని కస్తూర్బా బాలికల విద్యాలయాన్ని అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా హుస్సేన్ నాయక్ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని వెంటనే స్టేట్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నవీన్ నికోలస్ తో సెల్ ఫోన్ ద్వారా మాట్లాడి వీలైనంత త్వరగా విద్యార్థుల సమస్యలు పరిష్కరించా లని కోరారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ జి.వివేక్, ఎంపీడీవో క్రాంతి, బిజెపి కేసముద్రం మండల అధ్యక్షులు ఉప్పునూతల రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు పొదిల నరసింహారెడ్డి తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# బయ్యారం పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య అక్టోబర్ 24 : బయ్యారం పోలీస్‌స్టేషన్‌లో కేజీబివి పాఠశాల విద్యార్థినిలకు శుక్రవారం ఓపెన్‌హౌస్ కార్యక్రమం నిర్వహించారు.ఈ మేరకు విద్యార్థినిలకు స్టేషన్‌లో నిర్వహించే కార్యకలాపాలను గురించి వివరించారు.ఈ సందర్భంగా స్థానిక కేజీబివి పాఠశాల విద్యార్థినిలు పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు. ఓపెన్ హౌస్ కార్యక్రమంలో భాగంగా ఎస్ఐ తిరుపతి విద్యార్థినిలకు పోలీసుల విధులు,ఆయుధాల పనితీరు, స్టేషన్ రికార్డులు,నిర్వహణ, రిసెప్షన్ వ్యవస్థ, కమాండ్ కంట్రోల్ రూమ్, సీసీ కెమెరాలు తదితర అంశాలపై వివరించారు.విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు.అనంతరం ఎస్ఐ తిరుపతి మాట్లాడుతూ.. పోలీస్ స్టేషన్ సందర్శన ద్వారా విద్యార్థులకు పోలీసుల రోజువారీ విధులు, భద్రతా చర్యలు, సాంకేతిక పరిజ్ఞానం, తదితర అంశాలపై అవగాహన పెంపొందుతుందన్నారు. అలాగే డయల్ 100, షీ టీమ్, సైబర్ నేరాల నివారణపై అవగాహన కల్పించారు.మైనర్ డ్రైవింగ్, రోడ్డు భద్రతా నియమాలు బందోబస్తు అంశాలపై వివరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ మైబుభి, ఏఎస్ఐ శ్రీనివాస్ రావు,హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్ కనక తదితరులు పాల్గొన్నారు.



## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపీ



కేసముద్రం,అక్టోబర్ 24: కేసముద్రం విలేజ్ కు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు ముదిరెడ్డి వెంకట్ రెడ్డి తల్లి, రాష్ట్ర యువ నాయకులు ముదిరెడ్డి శ్రావణ్ నానమ్మ నర్సమ్మ ఇటీవల మృతి చెందగా విషయం తెలుసుకున్న మాజీ మహబూబాబాద్ పార్లమెంటు సభ్యురాలు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత శుక్రవారం మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి,తన ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని తెలపడంతో పాటు మృతురాలు నర్సమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కమటం శ్రీనివాస్ తో పాటు పలువురు నాయకులు, మృతురాలి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కల్లుగీత కార్మికుల హామీలను వెంటనే అమలు చేయాలి

**– కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గౌని వెంకన్న**



పెద్దవంగర: అక్టోబర్ 24: (సూర్య న్యూస్ ): ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం కల్లుగీత కార్మిక సంఘం హామీలను వెంటనే అమలు చేయాలని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గౌని వెంకన్న గౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన కల్లుగీత కార్మిక సంఘం సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి గౌని వెంకన్న మాట్లాడుతూ గీత కార్మికుల సమస్యలపై ఎన్నిసార్లు వినతి పత్రాలు అందించిన కూడా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తనట్లుగా వ్యవహరిస్తున్నదని ఎద్దేవ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర సలహాదారులు గుణిగంటి మోహన్ గౌడ్ మాట్లాడుతూ ప్రమాదాలు నివారించడానికి కాటమయ్య రక్షణ కవచాలు ఇప్పటివరకు గీత కార్మికులకు అందలేదని ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం గీత కార్మికులకు 4వేల పెన్షన్ 10 లక్షల ఎక్స్గ్రేషియా మద్యం షాప్ టెండర్లలో 25% ఇవ్వాలని, యువతీ యువకులకు ఉపాధి కలిగించే నీరా, తాటి ఈత ఉత్పత్తులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సహించాలని అన్నారు. గీత కార్మికుల హామీలను అమలు చేయకపోతే మంత్రుల ఇళ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షుడుగా అనపురం చంద్రమౌళి ఉపాధ్యక్షుడు బిసు వీరయ్య ప్రధాన కార్యదర్శి కోయేటి యాకయ్య గౌరవ అధ్యక్షుడు బొమ్మెర వెంకన్న సలహాదారుడు బిసు యాదగిరి సహాయ కార్యదర్శి, సోషల్ మీడియా కన్వీనర్ ఎరుకల సమ్మయ్య కోశాధికారి బొమ్మరి సోమయ్య కమిటీ సభ్యులుగా మద్దెల గురువయ్య ముత్యం సోమయ్య తండాల సంపత్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల గీత కార్మికులు పాల్గొన్నారు.

# విద్యార్థిని మృతి పై సీపీఐ నాయకుల ఆందోళన




భీమదేవరపల్లి, అక్టోబర్ 24(మేజర్ న్యూస్ సూర్య): వంగర పీవీ రంగారావు గురుకులం ఎదుట శుక్రవారం సీపీఐ నాయకులు ఆందోళన నిర్వహించారు. పదో తరగతి విద్యార్థిని శ్రీ వర్షిత అనుమానాస్పదంగా మరణించిన ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరపాలని, దీనికి కారణమైన అంశాలను వెలుగులోకి తేవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. విద్యార్థుల భద్రతపై అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని నేతలు విమర్శించారు. ప్రిన్సిపల్, కళాశాల సిబ్బంది పై తక్షణ చర్యలు తీసుకోవాలని, ఘటనలో నిర్లక్ష్యం చూపిన వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఆందోళనలో పాల్గొన్న నేతలను పోలీసులు అడ్డుకొని, వారిని అక్కడి నుంచి తరలించారు. దీంతో అక్కడ కొంత సేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. తర్వాత జిల్లా విద్యాధికారి వాసంతి గురుకులానికి చేరుకుని ఘటనా స్థలాన్ని పరిశీలించారు. విద్యార్థిని మృతి పై తక్షణ విచారణ జరిపి వాస్తవాలను ప్రజలకు తెలియజేస్తామని, బాధ్యులపై చర్యలు అనివార్యమని అధికారులు తెలిపారు. ఈ ఘటనతో గురుకులం విద్యార్థులు, తల్లిదండ్రుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది.

# కార్మికులకు అండగా తెలంగాణ బిల్డింగ్ వర్కర్స్ ఫెడరేషన్

**– బీసీ డబ్ల్యూ జనగామ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జోగు ప్రకాష్ తాండ్ర ఆనందం**

బచ్చన్నపేట అక్టోబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య) : భవన నిర్మాణ కార్మిక సంఘం బచ్చన్నపేట రెండవ మండల మహాసభ శుక్రవారం స్థానిక భావన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయంలో భవన నిర్మాణ కార్మిక రంగం జిల్లా కోశాధికారి అన్నెబోయిన రాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి జనగామ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జోగు ప్రకాష్ తాండ్ర ఆనందం పాల్గొని మాట్లాడుతూ భవన మరియు ఇతర నిర్మాణ కార్మిక సంఘం ఇతర కార్మిక సంఘాల దశబ్దాల పోరాట ఫలితంగా భవన నిర్మాణ కార్మికులకు ప్రమాద బీమా ఆరోగ్య బీమా ఇంకా అనేక కార్మికుల రావలసిన హక్కుల కోసం బీసీ డబ్ల్యూ ఎఫ్ ఐ తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్అనేక హక్కుల కోసం పోరాడుతుందని అటువంటి నిరంతరం కార్మికుల సమస్యలు ఏజండగా పనిచేసే బిసిడబ్ల్యుఎఫ్ సిఐటియుసంఘాన్ని కార్మికులు బలోపేతం చేయాలని అన్నారు. భవనిర్మాణ కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లు 50 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి 6000 పెన్షన్ ఇవ్వాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులను ఆదుకోవాలని లేబర్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఇవ్వాలి నాలుగు లేబర్ కోడులను వెనక్కి తీసుకోవాలని అన్నారు.అనంతరం బీసీ డబ్ల్యూ ఎఫ్ తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ సిఐటి అనుబంధ సంఘం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది బిసిడబ్ల్యుఎఫ్ తెలంగాణ బిల్డింగ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ అధ్యక్షులుగా మానపల్లి బిక్షపతి, కార్యదర్శిగా తుడు మధు,ఉపాధ్యక్షులుగా బుర్రి సుధాకర్,సహాయ కార్యదర్శిగా బత్తుల చంద్రయ్య, కమిటీ సభ్యులుగా గుండా రవి,మానపల్లి భూమయ్య, చిలుక కిష్టయ్య, గంధ మల్ల స్వామి,రాల బండి కనపచారి,లను ఎన్నుకున్నారు.




# ఎల్లమ్మ గుడిలో వైభవంగా పూజలు





జనగామ జిల్లా సూర్య (ప్రతినిధి అక్టోబర్ 24) :జనగామ జిల్లా కేంద్రంలోని బాలాజీ నగర్ శ్రీ రేణుక ఎల్లమ్మ గుడిలో అక్టోబర్ 22 నుండి నవంబర్ 20 వరకు ముప్పై రోజులపాటు దేవాలయంలో ఉదయం సాయంత్రం 108 శివలింగాకార దీపాలతో పూజా కార్యక్రమాలు జరుగుతాయని ఆలయ పూజారి మారుపాక శ్యాంప్రసాద్ తెలిపారు. ఈ మాసంలో శివనామస్మరణ, దీపారాధన, నది స్నానం ఉదయం లేచి చల్ల నీటితో స్నానాలు చేయడం నియమాలు పాటిస్తే ఆధ్యాత్మిక శాస్త్రీయ ఆరోగ్య ప్రయోజనాలతో శరీరం ఉత్సాహంగా ఉంటుందని, ఉసిరి చెట్టు కింద భోజనాలు ,దానధర్మాలు చేయడం వల్ల కుటుంబ కలహాలు చీడపీడల బాధ తొలగి సుఖశాంతులు కలుగుతాయని, దరిద్రం తొలగిపోతుందని అలాగే ఇంట్లో దీపాలు వెలిగించడం ద్వారా పితృదేవతల ఆత్మ శాంతించి ఆశీస్సులు లభిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు దూడల రమేష్ శోభారాణి, లగిశెట్టి పద్మావతి, తూముకుంట్ల వెంకట నరసింహారెడ్డి, పోకల వెంకటేశ్వర్లు, అయిత జయరాములు, గట్టు బిక్షపతి, వాణి, దోసపాటి శ్రీలక్ష్మి, తూముకుంట్ల విజయ, స్వాతి, సరళ ,ఆలేటి పద్మ, విజయ గౌడ్ పాల్గొన్నారు.

సూర్య
శనివారం 25 అక్టోబర్ 2025

# రికార్డు స్థాయి హాజరు

# ఉత్కంఠభరిత సాంకేతిక పోటీలు



కాజీపేట అక్టోబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య) దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద సాంకేతిక ఉత్సవమైన టెక్నోజియన్ 2025 మొదటి రోజు (అక్టోబర్ 24) విజయవంతంగా ముగియడంతో నిట్ వారంగల్ క్యాంపస్ ఉత్సాహం మరియు ఆవిష్కరణలతో కదిలిపోయింది. సుమారు 7,000 మంది విద్యార్థులు పాల్గొనగా, మొత్తం 1,614 పోటీ రిజిస్ట్రేషన్లు నమోదయ్యాయి. సుమారు 2 లక్షల ప్రైజ్ పూల్‌తో నిర్వహించిన ఈ పోటీలు అత్యంత ఉత్సాహభరితంగా జరిగాయి. రెండు రోజుల ఈ సాంకేతిక మహోత్సవం ముఖ్య అతిథి ప్రొఫెసర్ జి. మాధవి లత సాన్నిధ్యంతో ప్రారంభమైంది. ఆమె నిట్ వారంగల్ సివిల్ ఇంజినీరింగ్ విభాగం నుండి జియోటెక్నికల్ ఇంజినీరింగ్‌లో ఎం.టెక్ చేసిన గౌరవనీయ మాజీ విద్యార్థిని, మరియు ప్రస్తుతం ఐఐఎస్సి బెంగళూరులో ప్రొఫెసర్‌గా ఉన్నారు. ఆమె ప్రసంగం విద్యార్థుల సాంకేతిక ఆవిష్కరణల ఉత్సాహాన్ని వాస్తవ ప్రపంచ ఇంజినీరింగ్ ఉన్నతతతో అనుసంధానించింది. తన 17 సంవత్సరాల అనుభవాన్ని పంచుకుంటూ, ప్రొఫెసర్ మాధవి లత చెనాబ్ నది పై నిర్మించబడిన ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే వంతెన రూపకల్పన, ప్రణాళిక మరియు నిర్మాణంలో ఎదురైన సవాళ్లను వివరించారు. ఇది భారతదేశం యొక్క ఆధునిక ఇంజినీరింగ్ చరిత్రలో అత్యంత ప్రతిష్టాత్మక విజయాలలో ఒకటిగా నిలిచిందని ఆమె పేర్కొన్నారు. మొదటి రోజు నిట్ వారంగల్ సాంకేతిక క్లబ్బులు నిర్వహించిన పలు సవాళ్లతో కూడిన ఈవెంట్లు విద్యార్థుల ప్రాయోగిక నైపుణ్యాలను మరియు విశ్లేషణాత్మక ఆలోచనను ప్రతిబింబించాయి. ఈ ఏడాది టెక్నోజియన్ 2025లో: ప్రధాన విద్యార్థి క్లబ్బులు నిర్వహించిన 23 ఈవెంట్లు, విభాగాల సమాజాలు (సొసైటీలు) నిర్వహించిన 31 ఈవెంట్లు జరిగాయి. పోటీలతో పాటు, పలు వర్క్‌షాపులు, నిపుణుల ప్రసంగాలు మరియు కొత్తగా ప్రవేశపెట్టిన ఈవెంట్లు విద్యార్థులకు సరికొత్త సాంకేతిక దృక్పథాన్ని అందించాయి. ప్రధాన ఆకర్షణలు వాహన ప్రదర్శన: నిట్ విద్యార్థులు స్వయంగా డిజైన్ చేసి తయారు చేసిన రెండు వాహనాలు ు ఒక క్వాడ్ బైక్ మరియు మరొకటి ఎఫ్1 శైలిలో రేసింగ్ కారు ు ప్రదర్శించబడ్డాయి, ఇది విద్యార్థుల సృజనాత్మకత మరియు ఇంజినీరింగ్ ప్రతిభను ప్రతిబింబించింది. ది బ్లేజ్: జాతీయ స్థాయిలో నిర్వహించిన గేమింగ్ మరియు కోడింగ్ మారథాన్, పాల్గొనేవారి ప్రోగ్రామింగ్ మరియు సమస్య పరిష్కార నైపుణ్యాలను పరీక్షించింది. షార్క్ ట్యాంక్ 2.0: కొత్త ఆవిష్కర్తలు మరియు అంత్రప్రెన్యూర్లు తమ వినూత్న ఆలోచనలను నిపుణుల సమక్షంలో ప్రదర్శించిన పోటీ. రాకెట్




డిజైన్ అండ్ లాంచ్ (లాంచ్‌ప్యాడ్): విద్యార్థులు రూపొందించిన మోడల్ రాకెట్లను విజయవంతంగా ప్రయోగించి, వైమానిక గుణకాలు మరియు ప్రొపల్షన్ సూత్రాలను ప్రదర్శించారు. బాంబ్'స్ అవే: జట్లు రెండు రోజుల వ్యవధిలో పనిచేసే విమాన మోడల్‌ను రూపొందించి, వేగవంతమైన ప్రోటోటైపింగ్ నైపుణ్యాలను చూపించాయి. స్కూప్ స్టాప్: సృజనాత్మకత మరియు ఫుడ్ సైన్స్ కలయికలో ఐస్‌క్రీమ్ తయారీ పోటీ విద్యార్థుల్లో ఉత్సాహం రేపింది. మెటల్యూషన్: స్వీయ పునరుద్ధరణ గుణాలు కలిగిన పదార్థాలు మరియు స్మార్ట్ అల్లాయ్స్ ప్రదర్శన విద్యార్థులను ఆకట్టుకుంది. భూకంప నిరోధక భవన రూపకల్పన పోటీ: సివిల్ ఇంజినీరింగ్ విద్యార్థులు భూకంప స్థిరత్వాన్ని పరీక్షించే మోడల్ భవనాలను రూపొందించారు. "కౌన్ బనేగా సివిల్ ఇంజినీర్ ": బహుళ రౌండ్లలో జరిగిన వేగవంతమైన క్విజ్ పోటీ, చివర్లో "హాట్ సీట్" రౌండ్‌తో ముగిసింది. అదనంగా, మోడల్ ప్రోటోటైప్ క్లబ్ కేబుల్ స్టే బ్రిడ్జ్ మరియు ఆల్–టెరైన్ పెడెస్ట్రియన్ బ్రిడ్జ్ మోడళ్లను ప్రదర్శించింది. "లై డిటెక్టర్" ఈవెంట్: చర్మ ప్రతిస్పందన (స్వేదం) ఆధారంగా సమాధానాల నిజాయితీని కొలిచే వినూత్న సాంకేతిక పోటీ. ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ సొసైటీ ( ఈ ఈ ఎఫ్ ) నిర్వహించిన జెశ్చర్ డ్రిఫ్ట్ కార్ రేస్, పూర్తిగా చేతి సంకేతాల ద్వారా నియంత్రించబడిన రేసింగ్ ఈవెంట్‌గా నిలిచింది. "కోడ్ రెడ్" ఛాలెంజ్: పాల్గొనేవారు మొదట లేజర్ మేజ్‌ను అధిగమించి, తరువాత మోర్స్ కోడ్ ఆధారంగా బాంబ్ డిఫ్యూజ్ చేయాల్సిన ఉత్కంఠభరిత ఈవెంట్. "మ్యూటాడార్ట్" ప్రతి డార్ట్ త్రో తర్వాత నాలెడ్జ్ ఆధారిత ప్రశ్నలకు సమాధానం ఇవ్వాల్సిన ఆసక్తికర పోటీ. మెకానికల్ కిట్ అసెంబ్లీ: 45 నిమిషాల్లో విడదీసిన యంత్ర భాగాలను సరిగ్గా అసెంబుల్ చేయాల్సిన సవాల్. నీయాన్ క్రికెట్: చీకటి గదిలో నీయాన్ బాట్లు, బంతులు మరియు స్టంప్స్‌తో నిర్వహించిన ఆసక్తికర క్రికెట్ ఈవెంట్. రిమోట్ కంట్రోల్ కార్ రేసింగ్: విజ్ఞానాన్ని మరియు వినోదాన్ని మిళితం చేసిన సాంకేతిక రేస్. "ది లాంచ్‌ప్యాడ్": మోడల్ రాకెట్ల విజయవంతమైన ప్రయోగాలతో విద్యార్థుల ప్రతిభను ప్రదర్శించింది. టెక్నోజియన్ 2025 తొలి రోజు విద్యార్థుల ఆవిష్కరణాత్మక ఆలోచన, సాంకేతిక నైపుణ్యం మరియు ఇంజినీరింగ్ స్ఫూర్తితో నిండిపోయి, నిట్ వారంగల్‌ను భారతదేశంలో సాంకేతిక ప్రతిభకు కేంద్రంగా నిలిపింది.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

### – డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచందర్ నాయక్







దంతాలపల్లి,అక్టోబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని పెద్దముప్పారం గ్రామానికి చెందిన నాయకుడు రాజేశ్వర్ రెడ్డి కుమార్తె చైతన్య – సాయి చరణ్ రెడ్డి వివాహం శుక్రవారం శ్రీ వెంకటేశ్వర గార్డెన్స్ జరుగగా వివాహ వేడుకకు ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివాహం రెండు కుటుంబాలను కలిపే సాంస్కృతిక బంధం. వధూవరులు తమ వైవాహిక జీవితంలో పరస్పర విశ్వాసం, ప్రేమ, సమన్వయం వంటి విలువలను పాటిస్తూ సుఖ సంతోషాలతో జీవించాలి. కుటుంబ బంధాలను మరింత బలపరచడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఇల్లందు మాజీ శాసనసభ్యులు గుమ్మడి నర్సయ్య,దంతాలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ బట్టు నాయక్,జిల్లా నాయకులు, మండల నాయకులు, యూత్ నాయకులు,పట్టణ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి ఆశ్రుతను ఆశీర్వదించిన సోదా



పరకాల, అక్టోబర్ 24, మేజర్ న్యూస్ సూర్య : పరకాల మున్సిపల్ పరిధిలోని రెండో వార్డుకు చెందిన ఒంటేరు ప్రతిభ–అనిల్ కుమార్ గార్ల కూతురు ఆశ్రుత నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు, మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ. కార్యక్రమంలో బొచ్చు జెమిని తదితరులు పాల్గొన్నారు

# గీత కార్మికుల జిల్లా మహాసభను విజయవంతం చేయాలి



### - సాంబయ్య శ్రీనివాస్ గౌడ్

కాజీపేట అక్టోబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య) : తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం జిల్లా మహాసభను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గౌని సాంబయ్య గౌడ్, బుర్ర శ్రీనివాస్ గౌడ్ కోరారు. కాజీపేట మండలం మడికొండ గ్రామంలో సీనియర్ నాయకులు గడ్డం యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో కాజీపేట మండల అధ్యక్షులు బండి రంజిత్ గౌడ్ అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ గీతా కార్మికుల సమస్యల పోరాటంలో కార్మిక సంఘాలు ముందు ఉంటుందని తెలియజేశారు. సంఘం అభివృద్ధి కొరకు నవంబర్ 7వ తేదీ న జిల్లా మహాసభ నిర్వహణకు అందరూ సహకరించాలని జిల్లా కమిటీ సభ్యులను వారు కోరారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యులు అందరూ స్పందిస్తూ తమ వంతుగా సహకారం అందిస్తామని జిల్లా మహాసభను ఘనంగా నిర్వహించుకుందామని తెలియజేశారు. సభ్యత్వ నమోదు ప్రక్రియను నవంబర్ 1వ తేదీ లోపు పూర్తి చేయాలని కమిటీ నిర్ణయించింది. వారి వారి మండల అధ్యక్ష కార్యదర్శులు బాధ్యత తీసుకొని ఆయా గ్రామాలలో పర్యటించి కల్లు గీత కార్మిక సంఘం చేసిన సేవలు తెలియజేస్తూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పూర్తిచేస్తూ జిల్లా మహాసభకు ఆర్థిక వనరులు సమీకరించాలని జిల్లా కమిటీ నిర్ణయించింది. సభ్యత్వ నమోదు మరియు జిల్లా మహాసభకు మండలానికి ఒకరిద్దరు ఇన్చార్జిలను నియమించాలని కమిటీ సూచించింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు వల్లాల గంగాధర్ గౌడ్, జిల్లా గౌరవ సలహాదారులు మోడెం రాజేందర్ గౌడ్, కోతి సాంబరాజు గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు మాచర్ల సదానందం గౌడ్, కారంగుల రవి గౌడ్, పంజాల ఛటారి, ప్రభాకర్ గౌడ్, ధర్మసాగర్ మండల అధ్యక్ష, కార్యదర్శులు చింత మధు గౌడ్, ముంజ విజేందర్ గౌడ్, హసన్పర్తి మండల అధ్యక్షులు మోటపోతుల రాజు గౌడ్, పరకాల మండల అధ్యక్షులు మార్క రాము గౌడ్, భీమదేవరపల్లి మండల అధ్యక్షులు బుర్ర సమ్మయ్య గౌడ్, ఎలుకతుర్తి మండల అధ్యక్ష,కార్యదర్శులు జనగాని లక్ష్మీనారాయణ గౌడ్, బత్తిని శ్రీనివాస్ గౌడ్, ఐనవోలు మండల ప్రధాన కార్యదర్శి మడ్డీ రంజిత్ గౌడ్, గౌరవ అధ్యక్షులు తాళ్లపల్లి వెంకట నారాయణ గౌడ్, అశోక్ గౌడ్, బండి రవి గౌడ్, ఎలకతుర్తి మండలం ఉపాధ్యక్షులు మండ రాజకుమార్ గౌడ్, దండేపల్లి, తాటికాయల, క్యాతంపల్లి సొసైటి అధ్యక్షులు, అయినవోలు మండల ఉపాధ్యక్షులు మెరుగు రవీందర్ గౌడ్ పాల్గొన్నారు.

# సోమన్న ఆలయానికి కొబ్బరి చిప్పల వేలం ద్వారా రూ.5,41,116 లక్షల ఆదాయం

### - గత ఏడాది కంటేరూ.39,116 పెరిగిన ఆదాయం



పాలకుర్తి అక్టోబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య) : శ్రీసోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో 2025-2026 సంవత్సరం కొబ్బరి చిప్పలు పోగు చేసుకునే హక్కు కోసం నిర్వహించిన బహిరంగ వేలం పాట ద్వారా రూ.5,41,116 దేవాలయానికి ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈఓ సల్వాది మోహన్ బాబు తెలిపారు. శుక్రవారం ఆలయ కళ్యాణ మండపంలో సీల్ టెండర్ కం,వేలంపాట నిర్వహించగా జఫర్గడ్ మండల కేంద్రం చెందిన తాటికాయల ఎల్లయ్య కొబ్బరి చిప్పలు పోగు చేసుకునే హక్క కోసం రూ.5,41,116,లక్షల హెచ్చు పాట పాడి హక్కు దక్కించుకున్నారు. గత ఏడాది కంటే అదనంగా రూ.39,116 ఆదాయం వచ్చినట్లు ఈఓ తెలిపారు.కొబ్బరికాయలు పూజా ద్రవ్యములు అమ్ముకునే హక్క (అభిషేకం, వాహన పూజ సామాగ్రి మినహాయించి), తలనీలాలు తీసుకొనుటకు పాట ఎవరు టెండర్ షెడ్యూల్ కొనుగోలు చేయకపోవడంతో వాయిదా వేసినట్లు ఈఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయా శాఖ బోనగిరి ఇన్స్పెక్టర్ నిఖిల్, ఆలయ ప్రధాన అర్చకుడు దేవగిరి లక్ష్మన్న,ఆలయ సూపర్డెంట్ కొత్తపల్లి వెంకటయ్య, పాటదారులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సబ్సిడీ వ్యవసాయ యంత్ర పరికరాల కోసం దరఖాస్తు చేసుకోండి

### - నడికూడ మండల వ్యవసాయ అధికారి జై సింగ్

నడికూడ అక్టోబర్ 24 మేజర్ న్యూస్ సూర్య : నడికుడ మండలంలోనిరైతులు సబ్సిడీ వ్యవసాయ యంత్ర పనిముట్లు కోసం మండల వ్యవసాయ అధికారి కార్యాలయము రైతు వేదిక, నడికుడ యందు దరఖాస్తు చేసుకోవాలని నడికుడ మండల వ్యవసాయ అధికారి జై సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. యంత్ర పరికరముల వివరాలు: బ్యాటరీ/మాన్యువల్ స్ప్రేయర్స్ -132, పవర్ స్ప్రేయర్స్- 27, రోటోవేటర్స్ -07,బ్రష్ కటర్స్-02 పవర్ వీడర్లు -01, స్ట్రా బేలర్ -01,పవర్ టిల్లర్- 01, ట్రాక్టర్ పనిముట్లు(కల్టివేటర్లు,ఎంబి ప్లవ్, డిస్క్ హారో)-09, సీడ్ కం ఫర్టిలైజర్ డ్రిల్-01, బండ్ ఫార్మర్-01 పై పనిముట్లు అందుబాటులో కలవు. లి కావున కావలిసిన రైతులు మండల వ్యవసాయ అధికారి కార్యాలయము/రైతు వేదిక నడికుడ యందు,దరఖాస్తు చేసుకోగలరని మనవి.లేదా మీ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారులకు సంప్రదించగలరు. సబ్సిడీ యస్.సి యస్.టియ రైతులకు మరియు జనరల్ మహిళా రైతులకు 50శాతం ఇతరులకు 40శాతం సబ్సిడీ ఉంటుంది. దరఖాస్తు చేసుకొనుటకు ఆసక్తిగల రైతులు తేది:31.10.2025 లోపు దరఖాస్తు చేసుకోవాలి. పూర్తి వివరాలు కోసం సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించగలరని మనవి. దరఖాస్తు చేయదలచిన రైతులు దరఖాస్తు ఫారం నింపి



దానితోపాటు పట్టాదారు పాసు పుస్తకము జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, పాసు పోర్టు సైజ్ ఫోటో, మరియు బ్యాంక్ అకౌంట్ జిరాక్స్, ను జత చేసి సమర్పించగలరు. లి అదేవిధంగా ట్రాక్టర్ యంత్ర పరికరాల కోసం దరఖాస్తు చేసుకునే రైతులు ట్రాక్టర్ ఆర్ సి పేపర్ జత చేయవలసి ఉంటుంది. ప్రభుత్వం సబ్సిడీ ద్వారా అందిస్తున్న పరికరాలను రైతులు ఉపయోగించుకోవాలని ఆయన కోరారు

# ప్రభుత్వ లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి

### - డి ఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు





చెన్నారావుపేట అక్టోబర్ 24 మేజర్ న్యూస్ సూర్య : వైద్య సిబ్బంది ప్రజలకు ఏళ్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ సాంబశివరావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అయన ఆకస్మికంగా తనఖీ చేశారు. చికిత్స కోసం వచ్చిన రోగులను పరమార్శించి వారికీ అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్యక్రమాలను సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా అయన వెంట వైద్యాధికారి డాక్టర్ సరోజ, సి హెచ్ ఓ భద్రయ్య, నర్సింగ్ ఆఫీసర్లు ఎస్తేర్ బేలుహ, హేమలత, సూపర్ వైజర్లు ప్రేమలత కీర్యా, ఫార్మసిస్ట్ లీలారాణి తదితరులు పాల్గొన్నారు.

# చలో హైదరాబాద్ విజయవంతం చేయండి

- తెలంగాణ కార్మిక సమాఖ్య జిల్లా అధ్యక్షులు దైద సాగర్



దంతాలపల్లి,అక్టోబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ అసంఘటిత - సంఘటిత కార్మికుల ఆకలికేకలు సమస్యల పరిష్కారానికి నవంబర్ 27న చేపట్టిన చలో హైదరాబాద్ ఇందిరాపార్క్ మహాగర్జన సభను విజయవంతం చేయాలని తెలంగాణ కార్మిక సమాఖ్య మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు దైద సాగర్ అన్నారు. శుక్రవారం దంతాలపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద తెలంగాణ కార్మిక సమాఖ్య మహాగర్జన పోస్టర్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక లోకం ఒకరోజు పనిచేయకపోతే దేశ ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తం అవుతుందని, దీనిని గమనించి ప్రభుత్వాలు కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. హైదరాబాదులో చేపట్టిన మహాగర్జన సభను విజయవంతం చేయాలని కోరారు.కార్యక్రమంలో ధర్మారపు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులలో నైపుణ్యాన్ని పెంపొందించాలి

- సేవ తరుణి అధ్యక్షురాలు
- సేవాతరుణి ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టడీమెటీరియల్ పంపిణీ



నెల్లికుదురు అక్టోబర్ 24 మేజర్ న్యూస్(సూర్య) విద్యార్థులలో పరీక్షలలో ఉత్తీర్ణత పెంచే విధంగా నైపుణ్యాన్ని పెంపొందించాలనిసేవా తరుణి అధ్యక్షురాలు శ్రీదేవి రెడ్డి అన్నారు.శుక్రవారం మండలంలోని మేచరాజుపల్లి జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో లయన్స్ క్లబ్ఆఫ్ తొర్రూరు సేవా తరుణి పదవతరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్,పరీక్షకిట్లను పంపిణీ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ కనబరచడానికి తమ వంతుగా స్టడీ మెటీరియల్ పంపిణీ చేయడం జరిగిందని అన్నారు.స్టడీ మెటీరియల్ వినియోగించుకొని పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జి ఎల్ టి కోఆర్డినేటర్ శారద,లయన్స్ క్లబ్ సేవా తరుణి సభ్యురాలుఉమారెడ్డి,లయన్ రమేష్,పాఠశాల ఉపాధ్యాయురాలు జరిత, హరిసింగ్, రమేష్, మధుకర్, చంద్రయ్య,పి.ఈటి.శ్రీను,సేవతరుణిప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## టీబీ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- డబ్ల్యూహెచ్ఓ సలహాదారు డా. బ్లెస్సీ



భీమదేవరపల్లి, అక్టోబర్ 24(మేజర్ న్యూస్ సూర్య): క్షయ వ్యాధి నిర్మూలనలో వైద్య సిబ్బంది కృషి అత్యంత కీలకమని, ప్రతి రోగికి సమయానికి చికిత్స, మందుల సరఫరా, పర్యవేక్షణ నిరంతరం కొనసాగితే టీబీ నిర్మూలన లక్ష్యం త్వరితగతిన సాధ్యమవుతుందని వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ (డబ్ల్యూహెచ్ఓ) క్షయ వ్యాధి సలహాదారు డా. బ్లెస్సీ అన్నారు. ఆమె శుక్రవారం నాడు భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం కింద చేపడుతున్న కార్యక్రమాలను సమీక్షించారు. ఆరోగ్య కేంద్రంలోని తేమడ పరీక్షా ల్యాబ్ కార్యకలాపాలను పరిశీలించి, జరుగుతున్న పరిశోధన, నమూనా విశ్లేషణ విధానాలను తెలుసుకున్నారు. ప్రతి రోగికి అందుతున్న సేవల పట్ల సమగ్ర పర్యవేక్షణ కొనసాగించాలని, గ్రామ స్థాయి ఆరోగ్య బృందాలు ప్రజల్లో అవగాహన కల్పించాలని డా. బ్లెస్సీ సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డా. ప్రదీప్ రెడ్డి, టీబీ నోడల్ పర్సన్ రాజయ్య, ల్యాబ్ ఇంచార్జ్ సురేందర్, సిబ్బంది మల్లీశ్వరి, జ్యోతి, రత్న భారతి, రాజు, వనజ, స్వరూప, రాజేందర్, రవి, సంపత్, ఆశా కార్యకర్త పుష్పి, తదితరులు పాల్గొన్నారు.

## పశువులను తప్పించబోయి కారు బోల్తా



భీమదేవరపల్లి, అక్టోబర్ 24(మేజర్ న్యూస్ సూర్య): ఎల్కతుర్తి నుండి ముల్కనూర్ వైపు వెళ్తున్న కారు కొత్తపల్లి గ్రామ శివారులో శుక్రవారం ప్రమాదానికి గురైంది. రహదారిపై అకస్మాత్తుగా పశువులు రావడంతో డ్రైవర్ వాహనాన్ని అదుపు చేయబోయే ప్రయత్నంలో కారు బోల్తా కొట్టింది. ఈ సంఘటనలో కారులో ప్రయాణిస్తున్న వారికి స్వల్ప గాయాలయ్యాయి. స్థానికుల సమాచారం మేరకు, డ్రైవర్ అప్రమత్తంగా వ్యవహరించడం వల్ల పెద్ద ప్రమాదం తప్పిందని తెలిపారు. ఘటనపై పోలీసులు విచారణ జరుపుతున్నారు.

## మహిళ మెడలో నుంచి గొలుసు లాక్కెళ్ళిన దుండగులు

పెద్దవంగర: అక్టోబర్ 24: (సూర్య న్యూస్): గుర్తు తెలియని వ్యక్తులు టూ వీలర్ పై వెళుతున్న మహిళ మెడలో నుంచి బంగారు గొలుసు లాక్కెళ్ళిన సంఘటన పెద్దవంగర మండలంలో చోటుచేసుకుంది. బాధితురాలు గుమ్మడవెల్లి ఇందిర(55) భర్త వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం వరంగల్ ఫంక్షన్ కి వెళ్లి తొర్రూర్ నుండి టీవీఎస్ ఎక్సెల్ వాహనంపై స్వగ్రామమైన వడ్డెకొత్తపల్లి గ్రామానికి వెళుతున్న తరుణంలో పెద్ద వంగర పాత పోలీస్ స్టేషన్ దగ్గర టూ వీలర్ పై గుర్తు తెలియని మంకీ క్యాప్స్ తో ఉన్న ఇద్దరు వ్యక్తులు సుమారు సాయంత్రం 4:45 నిమిషాలకు తన మెడలో ఉన్నటువంటి 18 గ్రాముల బంగారు గొలుసును లాక్కెళ్లారని స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఇచ్చిన దరఖాస్తు ద్వారా తెలిపారు. దీనిపై సీసీ పుటేజ్ ల ఆధారంగా దుండగులను పట్టుకొని సొమ్మును రికవరీ చేస్తామని స్థానిక పోలీసులు తెలిపారు.

## సందీప్ కుటుంబానికి అమెరికా నుండి సహాయం

- మానవత్వం చాటుకున్న హరికృష్ణ
- బాధిత కుటుంబానికి సెక్షన్ అధికారి రాజేష్ ద్వారా సహాయం అందజేత
- ఫారెస్ట్ సెక్షన్ అధికారి రాజేష్ కృషి, హరికృష్ణ మానవతా స్పందన పట్ల గ్రామస్థుల కృతజ్ఞతలు



కొత్తగూడ అక్టోబర్ 24 (మేజర్ న్యూస్ ( సూర్య) : సహాయం చేయాలనే మనసుంటే దూరం అడ్డంకి కాదని నిరూపించిన సంఘటన కొత్తగూడ మండలంలోని చోటు చేసుకుంది. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఏంపల్లి సందీప్ కుటుంబ పరిస్థితి గురించి తెలిసిన కొత్తగూడ ఫారెస్ట్ సెక్షన్ అధికారి రాజేష్, అమెరికాలో నివసిస్తున్న తన స్నేహితుడు హరికృష్ణకు విషయం వివరించారు.విషయం తెలిసిన వెంటనే హరికృష్ణ హృదయపూర్వకంగా స్పందించి. బాధిత కుటుంబానికి నావంతు సహాయంగా 50 కిలోల బియ్యం, నిత్యావసర వస్తువులు లను ఫారెస్ట్ సెక్షన్ అధికారి రాజేష్ చేతుల మీదగా బాధిత కుటుంబానికి అందజేశారు. ఆ సహాయం అందిన సందీప్ కుటుంబం కన్నీటి పర్యంతమై దూరం ఎంత ఉన్నా మనసుంటే సహాయం చేయొచ్చు అని చెప్పిన మాటను కార్యరూపం దాల్చిన హరికృష్ణ మానవత్వానికి ప్రతీకగా నిలిచారని సెక్షన్ అధికారి రాజేష్ ను, సహాయ దాత రామకృష్ణ కు గ్రామ పెద్దలు, స్థానికులు ధన్యవాదములు తెలుపుతూ అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు కంగాల నాగేశ్వరావు, ఏంపల్లి నాగేశ్వరావు, వినయ్, అజ్మీర్ పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న ప్రభాకర్ సతీమణిని పరామర్శించిన హుస్సేన్ నాయక్



నెల్లికుదురు అక్టోబర్ 24 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోనిమేచరాజుపల్లి గ్రామంలోని బిజెపిజిల్లా ఉపాధ్యక్షులు పర్నె ప్రభాకర్ రెడ్డి సతీమణి రమాదేవి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్నజాతీయఎస్టికమిషన్ నెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్ శుక్రవారం వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించారు.అనంతరం హుస్సేన్ నాయక్ మాట్లాడుతూఅధైర్య పడవద్దు అని ధైర్యంగా ఉంటే త్వరగా కోలుకుంటారని ఉండాలనిఆకాంక్షించారు. వారి వెంటబిజెపి మండల అధ్యక్షులు చందు రాజు,జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటిమహేష్,గడ్డం అశోక్,గుగులోతు మదన్లాల్,ప్రధాన కార్యదర్శి రాసయాకిరెడ్డి,యుగేందర్,సురేష్,జిల్లా నాయకులు చల్లసంతోష్,తోట రమేష్,భూత్అధ్యక్షులు మోహన్ రావు,గుంశాలి,దినేష్,నాయకులు వేల్పుల సందీప్, రొయ్యల చంటి,సుందర్,తోట సురేష్, సలుగు సందీప్ పాల్గొన్నారు.

## శనిగ పంటలను ధ్వంసం చేసిన వ్యక్తులపై రైతు ఫిర్యాదు



భీమదేవరపల్లి, అక్టోబర్ 24(మేజర్ న్యూస్ సూర్య) : హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని రాంనగర్ గ్రామపంచాయతీ పరిధిలో మంగళపల్లి గ్రామంలో రైతు శనిగ పంట పూర్తిగా నాశనం అయిన సంఘటన కలకలం రేపుతోంది. తిప్పారపు వెంకటయ్య అనే రైతు దండవేని కోమల, బొల్లి రాజయ్యలకు చెందిన రెండు ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని శనిగ పంట సాగు చేస్తున్నారు. పంట కాయల దశకు చేరిన సమయంలో గురువారం అర్ధరాత్రి వంగర గ్రామానికి చెందిన కొంకట వెంకటస్వామి, అతని సోదరుడు వీరస్వామి ఇద్దరూ ట్రాక్టర్తో వచ్చి రోటవేటర్ సాయంతో పంటను పూర్తిగా ధ్వంసం చేశారని రైతు ఆరోపించాడు. మరికొన్ని రోజుల్లో పంట చేతికొచ్చేదని, సుమారు లక్ష రూపాయల నష్టం జరిగిందని బాధితుడు వెంకటయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై శుక్రవారం ఆయన వంగర పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. భూ యజమానులు దండవేని కోమల, బొల్లి రాజయ్యలు కూడా కొంకట వెంకటస్వామి, వీరస్వాములపై అదేవిధమైన ఫిర్యాదు చేసారని తెలుస్తోంది.